ANDHRA JYOTI VIJAYAWADA Regd No. HVJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

★★★ Telephones : 74212, 74343

సంపుటి 16
సంచిక 185

విజయవాడ, జనవరి 6, 1976 మంగళవారం

6 పేజీలు
25 పైసలు

123454

"ఆంధ్రజ్యోతి" చందా రేట్లు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
1 నెలకు	7-70	8-40
3 ,,	23 10	25-25
6 ,,	46-20	50-50
1 సంవత్సరం	92-40	101-00

విడి ప్రతి : 25 పైసలు ఆదివారం : 30 పైసలు

సముద్రపు నాచునుంచి ఆహారోత్పత్తి

విశాఖపట్టణం, జనవరి 5— సముద్రపు నాచునుంచి ఆహారాన్ని తయారుచేసే విధానాన్ని తాము కనుగొన్నట్లు ఇండియన్ సైన్స్ కాంగ్రెసు సమావేశంలో తమిళనాడులోని మండపంలోవున్న సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ పరిశోధనా సంస్థ శాస్త్రజ్ఞులు తెలియజేశారు.

ఒక తదరపు కిలోమీటరు విస్తీర్ణంలో మూడు టన్నుల నాచు కలిపి తాము కనుగొన్నట్టు వారు తెలియజేశారు.

పారిశ్రామిక రంగంలో ప్రయోజనరహితమైన కంట్రోల్స్ ఎత్తివేత

పార్లమెంటు ఉభయ సభల సమావేశంలో రాష్ట్రపతి వెల్లడి

ప్రణాళిక పెట్టుబడులు 25 శాతం పెంపు: త్వరలోనే పట్టణ ఆస్తుల బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, జనవరి 5 —

పారిశ్రామిక రంగంలో ఇక ఏమాత్రం ప్రయోజనకరంగాని కంట్రోళ్ళను తొలగించాలని, ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాల నిర్వహణలో సమగ్రమైన సంస్కరణలు చేపట్టాలని ప్రభుత్వం ఉద్దేశించిన్నట్టు రాష్ట్రపతి ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్ నేడు ప్రకటించారు.

పార్లమెంటు ఉభయ సభల సమావేశంలో నేడు ఆయన ప్రసంగిస్తూ, పట్టణ ఆస్తుల పరిమితి బిల్లును ఈ సమావేశంలోనే ప్రతిపాదించడం జరుగుతుందని కూడా తెలిపారు. పార్లమెంటు గత సమావేశానికి, ఈ సమావేశానికి మధ్యకాలంలో తీసుకువచ్చిన 22 ఆర్డినెన్సులను చట్టాలుగా మార్చడం ప్రస్తుత సమావేశంలో ప్రధాన కార్యక్రమమని ఆయన అన్నారు.

నేడు ప్రారంభమైన పార్లమెంటు ఉభయ సభల శీతాకాల సమావేశంలో రాష్ట్రపతి చేసిన ప్రసంగంలో ఆర్థిక పరిస్థితులకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. గత జూన్‌లో అత్యయిక స్థితి ప్రకటించిన తర్వాత జరుగుతున్న రెండవ సమావేశం ఇది.

వార్షిక ప్రణాళిక పెట్టుబడులు గత ఏడాదికన్న ఈ సంవత్సరం 25 శాతం ఎక్కువని. ప్రాధాన్యత రంగాలను గుర్తిస్తూ వచ్చే ఏడాది ఈ పెట్టుబడులు మరింత పెంచడం జరుగుతుందని శ్రీ అహ్మద్ చెప్పారు.

ప్రజలలో క్రమశిక్షణకై విజ్ఞప్తి

విదేశాల నుంచి, దేశంలోని అంతర్గత శక్తుల నుంచి ఎదురయ్యే ప్రమాదాన్ని ఎదుర్కొనేందుకు క్రమశిక్షణతో, అప్రమత్తంగా వుండాలని ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్ తమ ప్రసంగంలో విజ్ఞప్తి చేశారు.

20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలులో ప్రజలు పనిస్తూ సహకరించాలని ఆయన కోరారు.

మూడున్నర గంటలపాటు హిందీ, ఇంగ్లీషు భాషలలో ఆయన తమ ప్రసంగాన్ని చదివారు.

పరిశ్రమల ఆధునికీకరణకు చర్యలు

ప్రజలు ఎక్కువగా ఉపయోగించే తోళ్ళు, వంటదారవంటి వస్తువుల ఉత్పత్తి చేసే పరిశ్రమలను ఆధునికం చేయడానికి తర్వాత తీసుకొనడం జరుగుతుందని ఆయన ఉద్ఘాటించారు.

పారిశ్రామిక లైసెన్సింగ్ విధానాలు, పద్ధతులను సమీక్షిస్తున్నట్టు రాష్ట్రపతి తెలిపారు.

ఎగుమతులు అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకతను ఆయన ప్రస్తావిస్తూ, ఈ రంగంలో విధానాలు, పద్ధతులను సమీక్షించడం జరగగలదని, దీనికి చర్యలు చేపట్టి వస్తువుల ఎగుమతులు అభివృద్ధి జరిగేందుకు రాష్ట్రాల సహకారంతో ప్రత్యేక చర్యలు తీసుకొనడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

ఆర్థిక వ్యవహారాల నిర్వహణకు సమగ్ర పథకం

ఆర్థిక వ్యవహారాల నిర్వహణకు సంబంధించి ఒక సమగ్రమైన పరిశీలనను ఈ ఏడాది ఆరంభంలోనే చేపట్టినట్లు రాష్ట్రపతి వివరించారు. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఆర్థికాంశ నిర్వహణను కాలాలకు అప్పగిస్తారని. ఆడిట్ నుంచి కేటాయింపుల వరకు తెలిపారు. వివరాలు, వివరణలు, పద్ధతులు పరిశీలించగలరన్నారు.

ప్రతిష్టాత్మకమైన పరిశోధన, పరిశీలన ఇచ్చే ప్రాతిపదిక కలిగివుండే విధానం పాలన నిర్వహణకు సంబంధించిన పద్ధతులను మార్చవలసి వుంటుందని రాష్ట్రపతి చెప్పారు.

జనరాధా పెరుగుదల నిరోధానికి పథకాలు

జనాభా రేటు ప్రతి వెయ్యికి 30 మాత్రమేవుండేలా చేసేందుకు కొన్ని ప్రోత్సాహాలతో కొత్త ఎత్తుగడలను రూపొందించారు. ఇవి సమావేశాలలో అమలుపరచ వున్నట్టు రాష్ట్రపతి ఫక్రుద్దీన్ తెలియజేశారు.

ఇండియాలో 22వ రాష్ట్రంగా సిక్కిం రూపొందిన విషయం రాష్ట్రపతి ప్రస్తావించగానే సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

మహిళలకోసం జాతీయ ప్రణాళిక

మహిళల కోసం జాతీయ ప్రణాళిక రూపొందించినట్టు ఆయన చెప్పారు. ఈ ప్రణాళిక అమలు మహిళలు ఎదుర్కొంటున్న కొన్ని ఇబ్బందులను తొలగించడానికి దోహదం చేస్తుందని ఆయన అన్నారు.

వేతనాలు, పెన్షన్ చెల్లింపులు, ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్ల నిర్వహణ, సొమ్ము జమ, ఉపసంహరణలకు సంబంధించిన వివరణలు, పద్ధతులను సరిచేయడం జరుగుతుందని ఆయన చెప్పారు.

జాతీయ నీటివనరుల మండలి ప్రతిపాదన

నర్మదా, గోదావరి నదీజలాలకు సంబంధించిన వివాదాల పరిష్కారంలో పురోగతిని ఆయన అభినందిస్తూ, నదుల పరీవాహక ప్రాంతాలకు మాస్టర్ ప్లాన్ పథకాలను రూపొందించేవిధంగా తగిన అధికారాలతో జాతీయ నీటి వనరుల మండలిని ఏర్పాటుచేసే ప్రతిపాదనప్రభు

(మిగతా 2 వ పేజీలో)



టాంజానియా ఆర్థిక మంత్రి శ్రీ అమీర్ జమాల్ న్యూఢిల్లీలో రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహమ్మద్‌ను కలుసుకున్నప్పటి ఫొటో

లోకసభ స్పీకర్‌గా శ్రీ భగత్ ఎన్నిక

—ప్రధాని శ్రీమతి గాంధి అభినందనలు

న్యూఢిల్లీ, జనవరి 5 — లోకసభ స్పీకరుగా కాంగ్రెసుఅభ్యర్థి శ్రీ దాదిరామ్ భగత్ నేడు ఎన్నికైనారు.

శ్రీ జి ఎస్. ధిల్లాన్ కేంద్ర మంత్రి వర్గంలో చేరిన కారణంగా ఈ ఎన్నిక అవసరమని వచ్చింది.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి స్పీకర్ పదవికి శ్రీ భగత్ పేరును ప్రతిపాదించగా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె. రఘురామయ్య బలపరిచారు.

శ్రీ భగత్‌కు అనుకూలంగా 344 ఓట్లు, వ్యతిరేకంగా 58 ఓట్లు వచ్చాయి. అయిదుగురు సభ్యులు తటస్థంగా వున్నారు.

డిప్యూటీ స్పీకర్ శ్రీ జి జి స్వెల్ స్పీకర్ ఎన్నికకు కార్యక్రమాన్ని ప్రకటించగానే శ్రీమతి గాంధి శ్రీ భగత్ పేరు ప్రతిపాదించారు. శ్రీ దాదిరామ్ భగత్‌ను స్పీకరుగా ఎన్నుకొనవలసిందిగా తాను కోరుతున్నానని శ్రీమతి గాంధి ప్రతిపాదించారు.

శ్రీ రఘురామయ్య ప్రధాని ప్రతిపాదనను బలపరిచారు

ఇతర ప్రతిపాదనలు ఏవైనా వున్నాయా అని శ్రీ స్వెల్ అడుగగా, సంస్థాకాంగ్రెసు సభ్యుడు శ్రీ ప్రసన్నభాయ్ మెహతా జనసంఘం సభ్యుడు శ్రీ జగన్నాథరావు జోషీ పేరును ప్రతిపాదించారు. దాన్ని మరొక సంస్థా కాంగ్రెసు సభ్యుడు శ్రీ దిగ్విజయ నారాయణ్ సింగ్ బలపరిచారు

రెండు వేర్వేరు ప్రతిపాదనలు వచ్చిన కారణంగా తాను ఓటింగ్ జరపవలసి వస్తుందని డిప్యూటీ స్పీకర్ ప్రకటించారు.

మొదటి ప్రతిపాదనను అమోదించిన ఎడంలో రెండవదాన్ని ఓటింగ్‌కు పెట్టబోనని కూడా ఆయన తెలియజేశారు.

అంతట శ్రీ స్వెల్ స్పీకర్ పదవికి శ్రీమతి గాంధి చేసిన ప్రతిపాదనను ఓటింగ్‌కు పెట్టారు కొందరు ప్రతిపక్ష సభ్యుల అభ్యర్థనపై శ్రీ స్వెల్ ఈ ప్రతిపాదన మీద ఓట్లు లెక్కించడానికి విస్పష్టంగా చెప్పారు.

శ్రీమతి గాంధి ప్రతిపాదనను అనుకూలంగా 344 ఓట్లు, వ్యతిరేకంగా 58 ఓట్లు వచ్చాయి. అయిదుగురు సభ్యులు తటస్థంగా వున్నారు

శ్రీమతి గాంధి ప్రతిపాదనను అమోదించినట్లు శ్రీ భగత్ స్పీకర్‌గా ఎన్నికైనట్టు డిప్యూటీ స్పీకర్ ప్రకటించారు.

పార్లమెంట్ అధికారం పరిరక్షణకు ప్రధాని హామీ

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రసంగిస్తూ పార్లమెంటు అధికారాన్ని పరిరక్షించడానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని ఉద్ఘాటించారు. పార్లమెంటేతర శక్తులు సమర్థంగా పనిచేయడానికి తోడ్పడాలని లోకసభలోని అన్ని వర్గాలకు, ఎక్కడకు అమె విజ్ఞప్తి చేశారు

లోకసభ స్పీకరుగా ఎన్నికైన శ్రీ బి. ఆర్. భగత్‌కు తన అభినందనలు తెలియజేస్తూ పార్లమెంట్ పట్ల తమ బాధ్యతలను గుర్తించాలని సభ్యులను శ్రీమతి గాంధి కోరారు.

తన బాధ్యతలను నిర్వర్తించడంలో కొత్త స్పీకరితో సహకరించాలని సభలోని అన్ని వర్గాలకు అమె విజ్ఞప్తిచేశారు.

కొత్త స్పీకర్‌గా ఎన్నికైన వ్యక్తి ప్రజాసేవలో ఆరితేరినవారని శ్రీమతి గాంధి ప్రశంసించారు. పార్లమెంటేరియన్‌గా, మంత్రిగా ఆయన ప్రతిభావంతంగా కృషిచేసి ప్రశంసలు పొందిన వారేనని అమె చెప్పారు. ఆయన చెక్కుచెదరిపోలని శాసనాలను సమర్థంగా నిర్వహించారనికూడా అమె తెలిపారు. అతడం దీక్షకు ఆయన అందరి మన్ననలు పొందారనికూడా శ్రీమతిగాంధి చెప్పారు.

ఆయన కార్యదక్షతకు, బుద్ధికుశలతకు, సరసప్రియత్వానికి పేర్కొనుంది మిత్రులైన మిత్రులుగా వున్నారని. అంతర్జాతీయ సభలలో కూడా ఆయన ప్రజ్ఞాపాటవాలు ప్రదర్శించారని శ్రీమతి గాంధి శ్లాఘించారు.

సభా గౌరవ మర్యాదలను కాపాడడం స్పీకర్ ఎత్తమ కర్తవ్యమని పేర్కొంటూ దాన్ని నిర్వహించడంలో జాతి స్వాతంత్ర్యాన్ని, సమైక్యాన్ని పరిరక్షించడానికే ఆయన తోడ్పడినవాడు కాగలరని శ్రీమతి గాంధి ఉద్ఘాటించారు.

వివిధ ప్రతిపక్షం ప్రతినిధులు కొత్త స్పీకరుకు తమ సహకారం సహకారాలను అందజేయగలమని హామీనిచ్చారు.

శ్రీ భగత్ పార్టీ విభేదాలకు అతీతంగా లేకుండా ప్రతి సభ్యునివైపు విస్పష్టతకంగా వ్యవహరించగలరన్న ఆశాభావాన్ని వారు వ్యక్తంచేశారు.

కొత్త స్పీకరుకు అభినందనలు తెలియజేసిన వారిలో శ్రీ సమర్ముఖర్జీ (మార్క్సిస్టు). శ్రీ ఇంద్రజిత్ గుప్తా (సి. పి. ఐ.) శ్రీ విఫియన్ (డి. ఎం. కె.) శ్రీ ఫ్రాంక్ అంథోనీ (ఎంబి నేటెడ్) శ్రీ పి. కె దేవ్, శ్రీ హెచ్ ఎం. ఎజేల్ (బి. ఎల్ డి.) వున్నారు.

పార్లమెంట్ సమావేశం ప్రారంభ విశేషాలు

న్యూఢిల్లీ, జనవరి 5— పార్లమెంటు శీతాకాల సమావేశం ప్రారంభానికి వచ్చిన సభ్యులు సెంట్రల్ హాలులో కలుసుకుని ఒకరినొకరు సాదరంగా హృదయాలకు హత్తుకొని కరచాలనాలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ పర్యవేక్షణలో ఉపరాష్ట్రపతి శ్రీ జట్టి డిప్యూటీ స్పీకర్ శ్రీ జి జి స్వెల్ సమక్షంలో [illegible] పార్లమెంటు వచ్చారు.

ఇటీవల మంత్రిమండలిలో సభ్యుడుగా నియమితులయిన మాజీ స్పీకర్ శ్రీ జి ఎస్ ధిల్లాన్ సభకు ముందు సమావేశంలో కూర్చున్నారు. అయిన ప్రస్తుత కొత్త తరం విద్యుత్ మంత్రి శ్రీ దిన్సా లాలీ, క్రొత్తగా మంత్రి వర్గంలోకి వచ్చిన మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఏ ఏ నేతో కూర్చున్నారు. వారిని మాదిగానే సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

ప్రధానమంత్రి శ్రీమతి గాంధి 11 గంటలకు అయిదునిమిషాలు ముందుగా సభకు వచ్చారు. అమెను చూడగానే సభ్యులు హర్షధ్వానాలు చేశారు

రాష్ట్రపతి సభీపణి అహ్మద్ ప్రెసిడెంట్ అభిమానుల గ్యాలరీలో కూర్చొని సభా కార్యక్రమాలను తిలకించారు.

రాష్ట్రపతి తనప్రసంగాన్ని తొలుత హిందీలోను, అటు తరువాత ఇంగ్లీషులోను చదివారు

సెంట్రల్ హాలుకు వెళ్ళే ముందు ఆయన ప్రధానమంత్రితో కరచాలనం చేశారు.

అనంతరం ఆయన లోకసభ, రాజ్యసభ సెక్రటరీ జనరల్ వేరుగా సెంట్రల్ హాలులో ప్రవేశించారు.

ప్రధానమంత్రి మొదటి వరుసలో శ్రీ జగజీవన్‌రామ్, విదేశాంగ మంత్రి దినాథ్ ప్రక్కన రాష్ట్రపతి ఒక నిమిషంలో ప్రవేశించారనగా కూర్చొన్నారు

రాష్ట్రపతి ప్రసంగం ప్రారంభం కావడానికి అరగంట ముందుగా సెంట్రల్ హాల్ నిండిపోయింది. ప్రేక్షకుల గ్యాలరీలు నిండిపోయినాయి

రాష్ట్రపతి ప్రవేశించనున్నారనడానికి సంకేతంగా రాష్ట్రపతి గార్డులు బిగుల్స్ ఊదారు.

ప్రధాని మంత్రి ఎర్ర బోర్డరు మీగడరంగుగల బాదీసిలుకుడీ. ఆదే రంగు [illegible] వారు మొదటికు వచ్చారు

ప్రతిపక్ష సభ్యులలో ప్రముఖులు ప్రాంక్ ఆంథోనీ, కమ్యూనిస్టు నాయకులు [illegible], ఇంద్రజిత్ గుప్త ప్రముఖంగా కన్పించారు

రాష్ట్రపతి హిందీ ప్రసంగాన్ని తడవడానికి 25 నిముషాలు పట్టింది.

సిక్కిం సభ్యులను ఆయన స్వాగతం చెప్పగానే ఉభయసభల సభ్యులు హర్షధ్వానాలు చేశారు

సిక్కిం సభ్యుని ప్రమాణ స్వీకారం

లోకసభకు సిక్కిం నుంచి ఎన్నికైన ప్రథమ సభ్యుడు శ్రీ ఎస్. కె. రాయ్ ప్రమాణ స్వీకారంచేసి సభలో ఆసీనులైనారు

ఆయన వేదికపైకి వెళ్ళి హిందీలో ప్రమాణ స్వీకారం చేయగానే సుదీర్ఘమైన హర్షధ్వానాలతో సభ మారుమ్రోగింది

డిప్యూటీ స్పీకర్ శ్రీ స్వెల్‌తో కరచాలనం చేసిన తరువాత సిక్కిం సభ్యుడు కాంగ్రెసు సభ్యుల వరసలో కూర్చున్నారు.

తొలుత డిప్యూటీస్పీకర్ శ్రీ స్వెల్ స్పీకర్ పదవికి శ్రీ తిలాన్ రాజీనామా చేసినట్లు ప్రకటించారు.

శ్రీ కామరాజ్‌కు లోకసభ నివాళులు

సంస్థా కాంగ్రెసు నాయకుడు శ్రీ కె కామరాజ్‌కు లోకసభ నేడు శ్రద్ధాంజలి ఘటించింది.

శ్రీ కామరాజ్ మృతితో దేశం ప్రజ్ఞావంతుడైన నాయకుని, విధి చేసిన 'దోపిడి' వల్ల కోల్పోయిందని వక్తలు వర్ణించారు. సమున్నత సంప్రదాయం కొనసాగించిన మహనీయుని దేశం కోల్పోయిందని మహాసభ వివరించింది

ఏమి జ్ఞాపకాలను శ్రీ బి. శివరావు [illegible] అధ్యక్షుడు మాజీ సభ్యుడు మృతికి సభ శ్రద్ధాంజలి ప్రకటించింది. సభ్యులు ఒక నిముషం మౌనం పాటించారు

డిప్యూటీ స్పీకర్ శ్రీ స్వెల్ ప్రసంగిస్తూ స్వర్గీయ శ్రీ కామరాజ్ గొప్ప జాతీయ నాయకుడని, లోకసభలో ప్రముఖుడైన సభ్యుడని అన్నారు

లోకసభ సభ్యుడుగా దీర్ఘకాలం శ్రీ కామరాజ్ చేసిన సేవలను ప్రస్తావిస్తూ ఆయన మితభాషి అని. అయితే జాతి సేవకు అంకితమైన మహావ్యక్తి అని శ్రీ స్వెల్ వ్యాఖ్యానించారు.

ఆయన కార్యకర్త స్థాయినుంచి జాతీయ జీవితంలో ఉన్నతస్థాయి వరకు కలోరశ్రమ ప్రజలపట్ల అపూర్వమైన అభిమానం లేని విశ్వాసంతో దిక్కుమాలిన కృషివల్ల పైకివచ్చారని. శ్రీ కామరాజ్ గొప్పదేశభక్తి, పాలనాదక్షుడు అని క్లిష్టసమయాలలో దేశ సమస్యలను పరిష్కరించడానికి ఆయన పరుగుతీసి వాటిని దక్షత ఎంతగానో ఉపకరించినవని శ్రీ స్వెల్ కొనియాడారు.

శ్రీ కామరాజ్ పరిణామగా అడుగుమాట్లాడేవారని. అయితే సభ్యులపైన, జాతీయ సమస్యలపైన ఆయన ప్రభావం వుండేదని డిప్యూటీ స్పీకర్ అన్నారు.

డిప్యూటీ స్పీకర్ వ్యక్తిగత కె ఆర్ అచార్, దాకడు ఎ మ్మ బహ్మణ్యం. ప్రొఫెసర్ శిట్టాదార్య, పర్యాటక మణియన్ గిరీశ్, శేత్ సింగ్ అకార్ పురం మృతికి సంతాపం ప్రకటించారు.

కాంగ్రెసులో చేరాలని శివాజీగణేశన్ నిర్ణయం

మద్రాసు, జనవరి 5— ప్రముఖ నటుడు సంస్థా కాంగ్రెసును సమర్థించాలని కోరుతూ ఇలపడుతూ వచ్చిన శ్రీ శివాజీ గణేశన్ కాంగ్రెసు పార్టీలో చేరనున్నట్టు ప్రకటించారు.

శ్రీ బి మహాదేవన్ వెళ్ళే వాయిత్వంలోని తన మిత్రులతోపాటు తను కూడా కాంగ్రెసుపార్టీలో చేరతానని పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రకటించారు.

దేశంలోని, జాతీయ శక్తులను బలపరచడానికి తమిళనాడులోని రెండు కాంగ్రెసు పార్టీలు విలీనం కావలసిన అవసరాన్ని ఆయన ఉద్ఘాటిస్తూ, కేంద్రములో బలమైన ప్రభుత్వం, దానిలో సిద్ధాంత సామ్యం కలిగిన ప్రభుత్వాలు రాష్ట్రాలలోను వుండడం ఈ క్లిష్టసమయంలో చాలా అవసరమన్నారు.

ద్రవిడ మున్నేత్ర కజగం పార్టీ వ్యవస్థాపకులలో తాను ఒకడినని, సిద్ధాంత విభేదాల కారణాన 1954లో అపార్టీనుంచి వైదొలిగానని ఆయన వివరించారు.

శ్రీ కామరాజ్ వాయిత్వాన సంస్థా కాంగ్రెసులో సమర్థికోత్సాహంతో పని చేసినప్పటికి తాను ఆ పార్టీలో సభ్యుడుగా చేరలేదని శ్రీ శివాజీ గణేశన్ చెబుతూ 21 సంవత్సరాల తర్వాత ఇప్పుడు తాను ఒక రాజకీయపార్టీలో చేరి రాజకీయాలవల్ల శ్రద్ధాసక్తులు వహిస్తానని అన్నారు.

తన 15 వేల అభిమాన క్లబ్‌లలోని సభ్యులలో కనీసం 75 శాతంమందికూడా కాంగ్రెసు పార్టీలో చేరుతారని అనుకొంటున్నానని ఆయన చెప్పారు. తన అభిమానులు కేవలం పిరిం అభిమానులు మాత్రమే కారని, రాజకీయ కార్యకర్తలు కూడానని శ్రీ శివాజీ గణేశన్ పేర్కొన్నారు.

కడచిన వారం తాను ప్రధాన మంత్రి శ్రీమతిగాంధిని కలుసుకున్నప్పుడు రెండు కాంగ్రెసుల విలీనం గురించి శ్రీ కామరాజ్ అభిప్రాయాలను అమెకు ఎరుక పరిచినట్లు, డి. ఎమ్ కె వి అన్నా డి. ఎం. కె. వి కూడా శ్రీ కామరాజ్ ఏ విధంగా ప్రతిపాదించినదీ వివరించానని శ్రీ శివాజీ గణేశన్ చెప్పారు

శ్రీ కామరాజ్ కోరికలను నెరవేర్చడానికి కావలసిన సహకారం ఇస్తానని అమె హామీఇచ్చి, మనసులో ఎట్టి పంతాలూ పెట్టుకోకుండా, ఈ రెండు పార్టీలు కలిసి ఎనిచేయాలని అమె కోరినారని శ్రీ శివాజీ పేర్కొన్నారు

సంస్థా కాంగ్రెసు సమావేశం

ఇది ఇలా వుండగా సంస్థా కాంగ్రెసు కార్యకర్తల సమావేశం తిరుచినాపల్లిలో ఈ నెల 17 వ తేదీన జరుగుతుందని ప్రకటితమయింది.

దక్షిణాదిలో సుప్రీమ్ కోర్టు బెంచ్ ఏర్పాటుకు విజ్ఞప్తి

రాజమండ్రి, జనవరి 5— దక్షిణ భారతదేశంలో, అందునా హైదరాబాద్‌లో సుప్రీమ్‌కోర్టు బెంచి ఏర్పాటు చేయాలని ద్వితీయ ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల మహాసభ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. రెండు రోజులపాటు జరిగిన ఆ మహాసభ నేడు ముగిసింది.

కోస్తా జిల్లాలలో కూడా హైకోర్టు బెంచి ఏర్పాటు చేయాలనికూడా మహాసభ కోరింది. రాష్ట్ర రాజధానిగాక మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్‌లలో ఇరుచోట్ల హైకోర్టు బెంచ్‌లు ఎనిమిదున్న విషయాన్ని మహాసభ గుర్తుచేసింది.

రాష్ట్ర బార్‌కౌన్సిల్ సంఘం ఏర్పాటు చేసిన న్యాయ పథకానికి విరాళాలు ఇవ్వవలసిందిగా కోరారు ఈ విరాళాలపై ఆదాయం వస్తుందనుమతి వస్తుందని మినహాయించాలని కోరారు.

చిన్నపట్టణాలకు చెందిన న్యాయవాదులను హైకోర్టులు ప్రత్యక్షంగా రిక్రూట్ చేసుకోవాలని కోరారు పుటుంబ అనిసుంచి శ్రీ దనాన్ని మినహాయించడానికి వీలుగా కుటుంబ కనుతాల పరిమితి పట్టంను పవరించాలని కూడా వారు కోరారు. వివాహంకాని ప్రమాత్రలను మేజర్ కుమారులతో సమానంగా పరిగణించేటట్టు కూడా ఆ చట్టాన్ని సవరించాలని కోరారు.

మహాసభకు అధ్యక్షత జనరల్ శ్రీపి రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు.

"జనతా ఫ్రంటు అంటే పున్నదా?"

నేడు లోకసభలో తాను జనతాఫ్రంట్ తరఫున ప్రసంగిస్తున్నట్టు పి ఎస్. డి సభ్యుడు శ్రీ హెచ్. ఎమ్ ఎజేల్ అనగానే కాంగ్రెసు సభ్యులు "జనతా ఫ్రంట్ అంటూ వున్నదా?!" అని వ్యాఖ్యానించారు

జనతా ఫ్రంట్ తరఫున మాట్లాడే హక్కుకు, ప్రశ్నించే హక్కు ఎవరికీ లేదని ఆయన అన్నారు.

ఉద్యోగి సస్పెన్షన్‌కు ముందుగా అనుమతి

షరతు విధించే విషయమై ప్రభుత్వం యోచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 5 — ఏ ఉద్యోగినైనా సస్పెండ్ చేసేముందు పరిశీలన పొందాలనే యోచనలపై షరతు విధించే విషయం రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నది. అదే విధమైన షరతు లాకౌట్ విషయంలో కూడా విధించవచ్చు.

రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య ఒక ఇంటర్వ్యూలో ఈ విషయం వెల్లడించారు. రాష్ట్రంలో శాంతియుత పారిశ్రామిక సంబంధాలు ప్రకటంగా వుండేందుకు హామీగా ఈ రెండు ప్రధాన చర్యలు ఉద్దేశించినవని ఆయన చెప్పారు.

ఈ రెండు ప్రతిపాదనలకు అతి తొందరలోనే తుది రూపం ఇవ్వడం జరగవచ్చు

రాష్ట్రంలో పారిశ్రామిక సంబంధాలు తక్కువగాను, శాంతియుతంగాను వున్నప్పటికీ, రాష్ట్రంలో పారిశ్రామిక శాంతి నిర్వహణ మార్గంలో ఎదురయ్యే చిక్కులను తొలగించడం పంచిదిని భావించడం జరిగిందని ఆయన అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కనీస వేతనం కంటే ఏ యజమాని అయినా తక్కువ చెల్లించినప్పుడు అటువంటి కేసులను వెట్టి చాకిరితో సమానంగా పరిగణించేటట్టు కూడా ఆ చట్టాన్ని సవరించాలని కోరారు.

ఈ విషయం గురించి కేంద్రంతో తాను చర్చిస్తానన్నారు.

జాతీయ నీటివనరుల మండలి

ప్రతిపాదన

నర్మదా, గోదావరి నదీజలాలకు సంబంధించిన వివాదాల పరిష్కారంలో పురోగతిని ఆయన అభినందిస్తూ, నదుల పరీవాహక ప్రాంతాలకు మాస్టర్ ప్లాన్ పథకాలను రూపొందించేవిధంగా తగిన అధికారాలతో జాతీయ నీటి వనరుల మండలిని ఏర్పాటుచేసే ప్రతిపాదనప్రభు

(మిగతా 2 వ పేజీలో)

రాబీపంటల నిమిత్తం రైతులకు సహాయానికై 30 కోట్లు: రిజర్వుబ్యాంకు అంగీకారం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 5— రాష్ట్రంలో సహకారరంగంలో రాబీసంబంధ రుణాలలో వ్యవసాయదారులకు పరపతిగా రిజర్వుబ్యాంకు మంజూరు కోట్ల రూపాయలు మంజూరు చేసింది

కడచిన సంవత్సరం కేటాయించిన మొత్తానికి ఇది మూడురెట్లు.

వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జె. చొక్కారావు నేటి ఉదయం వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడుతూ కర్షకులకు ప్రోత్సాహకాలు ఎడుపులు, పరపతి సౌకర్యాలు అందజేయడంలో సమస్య ఏమీ లేదని, ఇంత వరకు జరిగిన ఏర్పాట్లు వారికి సంతృప్తి కలిగించాయని చెప్పారు.

చూర్కెటింగ్ పెదతలపాప్పిగా తయారయిందని మంత్రి పేర్కొన్నారు. కర్షకులు ఎదుర్కొంటున్న ఈ సమస్యలను ఎదుర్కొనేందుకు ఉపాయాలను గురించి ప్రభుత్వం ఎరికిలిస్తున్నది.

వినియోగదారులకు ఇబ్బంది కలుగకుండా, కర్షకులకు గిట్టుబాటుధర లభించడం అవసరమని మంత్రి శ్రీ చొక్కారావు అభిప్రాయపడుతున్నారు. ఈ లక్ష్యాన్ని సాధించే ఉపాయాలను గురించి చర్చిస్తున్నారు.

కొనేవారు ధాన్య సేకరణ ధర (ప్రొక్యూర్‌మెంట్) కంటే కొంచెం ఎక్కువో తక్కువో ఇస్తామనడంతో కర్షకులకు చాలా ఇబ్బందిగా ఉన్నది. సేకరణ ధరను (ప్రొక్యూర్‌మెంట్) పెంచడానికి అనుమతించవలసిందిగా పెక్కు రాష్ట్రాలు కేంద్రాన్ని కోరినాయి. కాని కేంద్ర ప్రభుత్వం అందుకు అంగీకరించలేదు

ఈలోగా రాబీపంట అధికోదికంగా పండించడానికి జిలాలలో పర్యటించి కార్యక్రమాలను సమీక్షించి సమస్యలను గురించి కర్షకులతో చర్చించవలసిందిగా వ్యవసాయశాఖ అధికారులను ప్రభుత్వం కోరింది.

కర్నూలు (రాయలసీమ) హైదరాబాద్, కరీంనగరు (తెలంగాణా)లలో కలెక్టర్ల ప్రాంతీయ సమావేశాలు ఈనెలలో జరుగుతాయి.

వరి పండే డెల్టా ప్రాంతాల కలెక్టర్ల సమావేశం కొంతకాలం క్రితం విజయవాడలో జరిగింది.

తమిళనాడు ప్రభుత్వం తలపెట్టిన 14.5 కోట్ల వ్యయం కాగల పెరియార్-లైగి ఆధునికీకరణ పథకానికి ఆర్థిక సహాయం చేయడానికి ప్రపంచ బ్యాంకు సూత్రప్రాయంగా అంగీకరించినట్టు మద్రాసు వార్త.

ఖమ్మంలో బ్యాంకునుంచి 37,500 అపహరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 5— ఖమ్మంలోని హైదరాబాద్ స్టేట్ బ్యాంకు బ్రాంచి కౌంటర్ నుంచి 37,500 రూపాయలు అపహరించినట్లు తెలుస్తున్నది

ఇక్కడి హైదరాబాద్ స్టేట్ బ్యాంక్ కేంద్ర కార్యాలయానికి పంపిన డబ్బు దారాన్నుంచి కొంత మంది అపరిచిత వ్యక్తులు ఖమ్మం బ్రాంచి కౌంటర్ నుంచి అ మొత్తాన్ని అపహరించినట్టు తెలుస్తున్నది

వివరాలు అందలేదు.

1976 జనవరి 6 మంగళవారం	1976 జనవరి 7 బుధవారం
శ్రీ శార్వరి నామ సంవత్సర పుష్య శుద్ధ పంచమి: రా॥ 11-49 శతభిషం: రా॥7-45 వర్జ్యం: రా॥ 2-54 నుంచి 4-41 వరకు	శ్రీ శార్వరి నామ సంవత్సర పుష్య శుద్ధ షష్ఠి: రా॥ 2-11 పూర్వాభాద్ర: రా॥ 10-30 వర్జ్యం: లేదు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

శాస్త్రవేత్తలకు నవ్య దృక్పథం

నిజమే. విజ్ఞానశాస్త్రంవల్ల మన పట్టణ జీవితం ఎంతో సుఖవంతంగా రూపొందుతున్నది. కొత్త కొత్త సదుపాయాలను, సౌకర్యాలను కనుగొనడంవల్ల మన పట్టణ జీవితం క్రమక్రమంగా ఆకర్షణీయంగా పరిణమిస్తున్నది. ఇందుకు మన విజ్ఞాన శాస్త్రాన్ని, విజ్ఞాన శాస్త్రవేత్తలను మనసారా అభినందించవలసిందే.

కాని, మన గ్రామీణ ప్రజల మాట ఏమిటి? మన జనాభాలో నూటికి 80 మంది గ్రామాలలోనే నివసిస్తున్నారు. ఈ వ్యవస్థలో ఇంతలో మార్పుజరిగే అవకాశం లేదు. దీనిలో ఒక్కసారిగా మార్పు జరగడంకూడా వాంఛనీయంకాదు. అందువల్ల, మన ఆర్థిక వ్యవస్థలోనే తీవ్రమైన విపర్యయాలు ఏర్పడవచ్చు.

మన జనాభాలో దాదాపు నాలుగింట మూడు వంతుల మంది నివసించే గ్రామాల అవసరాలవైపు మన శాస్త్రవేత్తలు ఇంత వరకు తగినంతగా తమ దృష్టిని ప్రసరించినట్లు కనిపించదు. మన విజ్ఞాన శాస్త్ర ఫలితాలు అత్యధిక సంఖ్యాప్రజానీకం నివసించే గ్రామాలకు అందుబాటులోకి వచ్చేవరకు, ఇంకా అజ్ఞానంలో, అమాయకత్వంలో, వెనుకబడినతనంలోనే కొట్టుమిట్టాడుతున్న గ్రామాలపై విజ్ఞానశాస్త్రపు వెలుగులు ప్రసరించేవరకు దానికి సార్థక్యం లేదు.

వ్యవసాయ రంగంలో సాధించిన విజ్ఞాన శాస్త్ర ఫలితాలు ఇటీవల కొంతలో కొంత మన గ్రామాలకు అందుతున్న మాట నిజమే అయితే, నానాటికి పెరుగుతున్న గ్రామీణుల నిత్యజీవి తావసరాలను దృష్టిలో పెట్టుకుని, వారి జీవితం మరింత సౌభాగ్యవంతం, మరింత సుఖవంతం కావడానికి మార్గాలను, సాధనాలను శాస్త్రవేత్తలు కనుగొనాలి.

అందువల్లనే, మొన్న విశాఖపట్నంలో జరిగిన ఇండియన్ సైన్స్ కాంగ్రెసు 64వ మహాసభలో ప్రసంగిస్తూ ప్రధాని ఇందిరా గాంధి గ్రామాలను, గ్రామీణ ప్రజల అవసరాలను, అత్యధిక సంఖ్యాకులైన వారి జీవితాలను సుఖమయంచేసే సాధనాలను కనిపెట్టవలసిన ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకుని, పరిశోధన జరపాలని మన శాస్త్రవేత్తలను హెచ్చరించడం జరిగింది.

మహాసభ అధ్యక్షుడు డాక్టర్ ఎమ్. ఎస్. స్వామినాథన్ అన్నట్టు, శాస్త్రవేత్తల సంఖ్య విషయంలో మన దేశం ప్రపంచంలో ఐదవ స్థానంలో వున్నా, మనం వెనుకబడి వుండడానికి ఒక కారణం జనాభాలో అధిక సంఖ్యాకులు నివసించే గ్రామాల అవసరాలను మన శాస్త్రవేత్తలు నిర్లక్ష్యం చేయడమేనని చెప్పవచ్చు.

గ్రామాల అవసరాలను మన శాస్త్రవేత్తలు అలక్ష్యం చేసి, పట్టణావసరాలనే దృష్టిలో పెట్టుకుంటే పట్టణ జీవితంపట్ల గ్రామాలలో మోజు, ఆకర్షణ పెరిగి, పట్టణాలకు గ్రామీణుల వలస పెరిగి, దేశ ప్రమాదం వున్నది. ఇందువల్ల, మన ఆర్థిక వ్యవస్థలో కీలకమైన పాత్ర నిర్వహించే గ్రామీణ వ్యవస్థ కారుమార్గుకాగల ప్రమాదం సంభవం వున్నది.

వ్యవసాయానికి తగినంత విద్యుచ్ఛక్తి లభించ గ్రామాలలో వర్షపు ఎన్నో చిక్కులు ఏర్పడుతున్నారు. ఇందుకు పరిష్కార మార్గం బొగ్గునుంచి గ్యాస్ ఉత్పత్తి, గోబర్ గ్యాస్ తయారీకి, చక్కెర ఫ్యాక్టరీలలో ఉత్పత్తి అయ్యే విద్యుచ్ఛక్తిని వ్యవసాయావసరాలకు వినియోగించగల లభకరాలు—వీటిని గురించి శాస్త్రవేత్తలు మరింతగా పరిశోధన జరపాలి. అదేవిధంగా మనం నిర్లక్ష్యం చేస్తున్న అపారమైన సౌరశక్తి — ప్రకృతిసిద్ధంగా లభించే మహచ్ఛక్తి — విషయంలోకూడా ఇతోధికంగా పరిశోధన జరగాలి. లక్షయంగా లభించే అణుశక్తిని ఏటిసరఫరా లేని ప్రాంతాలను ఏటిని సప్లయి చేయడానికి ప్రయోగించవచ్చు. ఇందువల్ల. సాగు కుండా నిరుపయోగంగా వుండిపోయిన లక్షలాది ఎకరాలను సస్యశ్యామలం చేయవచ్చు.

ఇంతకూ శాస్త్రవేత్తల దృక్పథంలో మార్పు. డాక్టర్లవలెనే వారు కూడా తమ దృష్టిని పల్లె ప్రాంతాల వైపు మళ్ళించాలి. లయిలే ఇందుకు కేవలం శాస్త్రవేత్తల వైనే భారం వెయ్యడం, బాధ్యత మోపడం భావ్యం కాదు. గ్రామ ప్రాంతాల అవసరాలపై వారు పరిశోధన జరపడానికి తగిన వాతావరణాన్ని, ప్రోత్సాహాన్ని ప్రభుత్వం కల్పించాలి. ఇది జరగనంతవరకు "పల్లె ప్రాంతాలవైపు దృష్టిని మళ్ళించండి" అని వారికి చెప్పే హితవచనాలు కేవలం నినాదాలుగానే మిగిలిపోతాయి.

సంగ్రహ వార్తలు

నవంబరు 26 న జాతీయ విపత్తు దినం

న్యూఢిల్లీ, జనవరి 5— ప్రతి సంవత్సరం నవంబరు 26వ తేదీని "జాతీయ విపత్తు దినం"గా ఎరిగించాలని బంగ్లాదేశ్ ప్రభుత్వం నిర్ణయించినట్లు బంగ్లాదేశ్ డిప్యూటీ హైకమిషనర్ తెలియజేసింది.

ఇరాన్ పెట్రోల్ సప్లయి నిలిపివేతకు తిరస్కృతి

న్యూయార్క్, జనవరి 5— అరబ్ దేశాలతో స్నేహసంబంధాలు కొనసాగించాలని ఇరాన్ రాజు కోరుకున్నప్పటికీ, సిరియా ఒత్తిడి చేస్తున్నప్పటికీ ఇజ్రాయిల్‌కు పెట్రోల్ సరఫరాలు పూర్తిగానిలిపివేయడాన్ని ఆయన తిరస్కరించాడు. అలాగే టెహరాన్‌లో పాలస్తీనా విమోచన సంస్థ కార్యాలయం ఏర్పాటుకు కూడా ఆయన తిరస్కరించారని న్యూస్ వీక్ పత్రిక వెల్లడి.

ఈ నెలాఖరులో అర్జెంటీన అధ్యక్షురాలి పదవీ విరమణ

న్యూయార్క్, జనవరి 5— ఈనెలాఖరునాటికి అర్జెంటీన అధ్యక్షురాలు ఇసాబెల్ పెరాన్ పదవి విరమణ చేయగలరని అర్జెంటీనా సైనిక వర్గాలు అమెరికా గూఢచారి శాఖకు చెప్పినట్లు న్యూస్‌వీక్ పత్రిక పేర్కొంది.

బంగ్లాదేశ్‌లో మాజీ సైనికాధికారి అరెస్టు

ఢాకా, జనవరి 5— బంగ్లాదేశ్ సైన్యంలో మాజీ అధికారి మేజర్ ఎ. హెచ్. జిజుర్రీన్, అతని ఎదిమంది అనుచరులను బంగ్లాప్రభుత్వం అరెస్టు చేసినట్లు అధికారపూర్వకంగా తెలిసింది.

దర్బాన్‌లో బస్ ప్రమాదం: 25 మంది ఆఫ్రికన్ మృతి

దర్బాన్, జనవరి 5— దక్షిణ దర్బాన్‌లో నిన్న ఒక బస్ పర్వతమార్గంలో పడుతున్నా ప్రమాదానికి లోనుకాగా 25 మంది ఆఫ్రికన్లు మరణించారు.

ఉత్తర ఐర్లండ్‌లో ఐదుగురు కాథలిక్‌ల హత్య

బెల్‌ఫాస్ట్, జనవరి 5— ఉత్తర ఐర్లండ్‌లో నిన్న రాత్రి రెండుచోట్ల జరిగిన కాల్పులలో ఐదుగురు రోమన్ కాథలిక్‌లను మనుగుడేసుకున్న వాయిద వ్యక్తులు హత్యచేశారు.

చెరకుతోటలకు మేలురకాల విత్తనాల ప్రాముఖ్యం

చెరకువంట దిగుబడిని పెంచడానికి మేలైన విత్తనం సేకరించడం చాలాముఖ్యం. చెరకు గడ ప్రతి కణుపుదగ్గర ఒక మొగ్గ లేక కన్ను వుంటుంది. ఈ మొగ్గ మొదలు చెరకుగా ఎదిగి పంకలు పెట్టి ఎక్కువ దిగుబడినిస్తుంది. నాటే చెరకు ముక్కలో ప్రతి కణుపుదగ్గర స్ఫుటమైన, పుష్టికరమైన మొగ్గ (కన్ను) వుండాలి.

చెరకుగడను మూడు కళ్ళగల ముక్కలు (ముచ్చెలు)గా నరికి నాటడం శ్రేష్ఠం. ఎకరం పొలం నాటడానికి 12,000 నుంచి 15 000 మూడు కళ్ళగల ముచ్చెలు కావాలి అంటే 37600 ముక్కలు ఉండాలి. మూడు కళ్ళగల ముచ్చెలు తయారుచేసిన వెంటనే నాటడానికి అవకాశం లేనప్పుడు ముచ్చెలను నీడలో చెత్తలో కప్పి రెండు, మూడు రోజులు నిలవవుంచి నాటవచ్చు. మొలకెత్తడం దెబ్బతినదు. ముచ్చెలను నిల్వచేయడంలో కండ్లు (మొగ్గలు) ఎండిపోకుండాను, దెబ్బతగలకుండాను జాగ్రత్త చేయడం ప్రధానం.

లేత చెరకు గడ నుంచి తయారు చేసిన ముచ్చెలు, ముదిరిన చెరకు గడనుంచి తయారు చేసిన ముచ్చెల కన్నా బాగా మొలకెత్తుతాయి. ముదురు చెరకు (10-12 నెలలు) గడల చివర భాగాల నుంచిగాని ప్రత్యేకంగా విత్తనం కొరకు పెంచిన అరు లేక ఏడు నెలలు వయస్సుగల లేవడి రోటలనుంచిగాని ముచ్చెలను తయారు చేసి నాటడం మిక్కిలి శ్రేష్ఠం. లేత గడముచ్చెలలో హెచ్చు పాళ్ళలో నత్రజని, గ్లూకోజువంటి ఎదార్థాలు వుండడంవలన, మొక్కలు బాగా పుట్టి ఏపుగా ఎదుగుతాయి లేవడి రోటనుంచి విత్తనంకి నాటిన పొలంలో ముదురుతోట నుంచి సేకరించి నాటిన విత్తనంకంటె ఎకరానికి సుమారు 6-7 టన్నుల అధిక దిగుబడి

శ్రీ

గోనా రామారావు

వస్తుంది. ముదురుతోట నుంచి విత్తనం వాడితే ఈ క్రింది ఉదహరించిన సిద్ధాంతులు తప్పక అవలంబించాలి.

ముదురు తోటలు కొట్టినపుడు, గడలో పెరిగిన మూడవవంతు మాత్రం విత్తనానికి ఉపయోగించాలి. తోటలో చెరకుగడంచే పుడుగులు, తెగుళ్ళు లేకుండా ఆరోగ్యంగా వున్న మొక్కల తోటనుంచే విత్తనం నాటాలి పూతపూయని తోటనుంచే విత్తనం సేకరించాలి. కార్పు లేక పిలక (బోడు) తోటలనుంచి ఎట్టి పరిస్థితులలోను విత్తనం సేకరించరాదు. నీటి ముంపుకు లోనైన పొలాలనుంచి విత్తనం సేకరించరాదు. కణుపులవద్ద ప్రేట్టువల్లనే ముచ్చెలను విత్తనానికి వాడరాదు.

విత్తనం ముచ్చెలు తయారుచేసేటప్పుడు చీడపురుగులు—తెగుళ్ళు అంటిన గడలు కనపడితే వాటిని ఏరి తీసివేయాలి. విత్తనంగడలను మూడు కంటులుగల ముక్కలుగా నరికి నాటాలి. ఎక్కువ కణుపులుగల ముక్కలుగా నరికి నాటితే మొలకెత్తడం తగ్గుతుంది పైగా త్రాలను తప్పక అదరించాలి. అదరించినప్పుడే ఎక్కువ దిగుబడి సాధించడానికి వీలవుతుంది.

విత్తనంకొరకు లేవడి రోటలు

చీడలు—తెగుళ్ళు లేని. పుష్టికరమైన విత్తనం నాటడానికి ప్రత్యేకంగా విత్తనంకొరకు లేవడి తోటలు పెంచడం చాలాముఖ్యమైన ఆవశ్యకత. లేవడి రోటలను శ్రద్ధగా పెంచి,

పాడి పంటలు

రాకుండా సస్యరక్షణ చర్యలు తీసుకోవచ్చు. రోటను లేత వయస్సు (6—7 నెలలలో)లో కొట్టి విత్తనంగా వాడడంవల్ల ఎక్కువ మొలక శక్తి గల ఆరోగ్యవంతమైన విత్తనం లభిస్తుంది.

విత్తనంకోసం రోటను జనవరి మూడవ వారంలో నాటాలి. దీన్ని తిరిగి జూలై ఆంతంలో కొట్టి, మడిలో విత్తనంగా నాటాలి జనవరిలో నాటిన లేతరోట పిస్తీర్ణం నుంచి పొందిన విత్తనం 8-10 వంటల పిస్తీర్ణంలో జూలైలో నాటడానికి సరిపడుతుంది.

జూలైలో నాటిన లేత రోటను 6—7 మాసాల వయస్సులో కొట్టి (ఫిబ్రవరి—మార్చి నెలలలో) ముదురు రోటలు వేయడానికి వాడాలి. జూలైలో నాటిన ఒక ఎకరం విత్తనం రోటనుంచి 8—10 ఎకరాలు పిస్తీర్ణం నాటడానికి సరిపడే విత్తనం పొందవచ్చు ఈ పద్ధతి చాలా శ్రేష్ఠమైనది.

నాటడానికి ముందుగా విత్తనపు ముచ్చెలను 0.1 శాతం మలాథియాన్ ద్రావణంలో ఒక బొమ్మ మలాథియాన్ మందు మూడు గ్యాలన్ నీళ్ళలో కలపాలి. ఒక గంటవరకు వుంచి. తీసి నాటాలి. ఇలా చేయడంవల్ల పొలాను పుడుగు నుంచి నివారించవచ్చు. ముచ్చెల చివరి భాగాలను 0.5 శాతం అగలాల్ లేక అరిటాన్ ద్రావణంలో (అనగా 250 గ్రాములు 3 శాతం అగలాల్ పొడిని 50 లిట్లు నీటిలో కలిపినాగాని, లేక 125 గ్రాములు 6 శాతం అరిటాన్ మందును 50 లీటర్ నీటిలో కలపాలి) ముంచి నాటాలి. దీని వలన శిలీంధ్ర సంబంధమైన తెగుళ్ళు రాకుండా కాపాడవచ్చు.

విత్తనం తొటలనాటే పొలాలను ఎకరానికి 20 బండ్లు (10 టన్నులు) పశువుల పెంటగాని, కంపోస్టు ఎరువుకానివేసి దాగా కలిపి దున్నాలి. ముచ్చెలు నాటేముందు 45 కిలోగ్రాములు భాస్వరికామ్లం (300 కేజీల సూపర్ ఫాస్ఫేటు), 45 కిలోగ్రాములు పొటాష్ (75 కేజీలు మ్యూరియేట్ ఆఫ్ పొటాష్). ఎరువులు దాళ్ళలోనేసి పట్టిలో కలియబెట్టాలి. చెరకు నాటిన 30 రోజులకు, 60 రోజులకు రెండు వర్యాయాలు, ఎకరానికి 22.5 కేజీలు నత్రజని నొప్పుగల (115 కేజీలు అమ్మోనియం సల్ఫేటు గాని, 54 కేజీల యూరియాగాని) మొక్కలు మొదళ్ళు దగ్గర గాళాలు తీసి ఎరువువేసి మట్టితో కప్పాలి. ఎరువువేసిన వెంటనే నీరు పెట్టాలి. ముచ్చెలు మొలకెత్తడం ప్రారంభమవుతుంది. కలుపు మొక్కలను పెరగనియకుండా తీసివేయాలి. ఎరువుల పద్ధతిని గొప్పత్రవ్వాలి. విత్తనపు తోటను వేసవికాలంలోను, వరికాలంలోను నాడు దగ్గర దగ్గరగా కట్టాలి. వర్షాకాలంలో చేలో నీరు నిలువ వుండకుండా లైటుపోయేటట్లు కాలువలు ఏర్పాటుచేయాలి. వారానికి రెండు వర్యాయాలు చెరకు వరుసలమధ్య తిరిగి పురుగులు, తెగుళ్ళు లేకుండా పరీక్షించాలి. ఏదైనా కనిపిస్తే వెంటనే సస్యరక్షణ చర్య తీసుకోవాలి. విత్తనపు తోటలను, రైతులకు అందుబాటులో వుండేటట్లు పెంచుతూ విత్తనం పరవరా చేసుకోవాలి. దూరప్రదేశాలకు విత్తనం రవాణా చేయడంవల్ల కండ్లకు దెబ్బతగిలి మొలకెత్తడం తగ్గుతుంది. విత్తనాన్ని ఒక చోటనుంచి మరొకచోటకు తీసుకొనివెళ్ళునపుడు ఆకులు, తొడిమలు రాలకుండా తీసుకొని వెళ్ళాలి. చెరకు నండించే ప్రతి రైతు విత్తనంకోసం లేవడి తోటను పెంచుకొనిగాని, దగ్గరగా లభ్యమయ్యే లేవడితోటల నుంచి సేకరించి గాని వాడాలి. ఆరోగ్యవంతమైన విత్తనం వాడినప్పుడే అధిక దిగుబడిని పొందవచ్చు.

ఇటీవల చెరకు సస్యంలో గడ్డి దుబ్బు తెగులు, ఎర్ర కుళ్ళు తెగులు, కొరడా తెగులు మొదలైన వనిఎక్కువగా కనబడడంతో దిగుబడులు తగ్గడమేగాక, కొన్ని ప్రాంతాలలో చెరకు నండించడం మానివేయవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ తెగుళ్ళు శిలీంధ్రాలవల్ల "వైరస్", "మైకోప్లాస్మా" అనబడే అతి సూక్ష్మజీవుల్ల వల్ల వ్యాప్తి చెందుతున్నాయి. ఈ తెగుళ్ళు చెరకు గడలలో అంకురం ఏర్పడుకొనడంవల్ల పండులలో నివారించడానికి అవకాశంలేదు. ఈ తెగుళ్ళు వేడినీరు లేక వేడిగాలి తగిలితే నివారించవచ్చునని శాస్త్రజ్ఞులు తెలిపారు. వేడి నీటిలో

(మిగతా 4 వ పేజీలో)

ఛండీగఢ్ దుర్ఘటనపై రాష్ట్రపతి ఆందోళన

న్యూఢిల్లీ, జనవరి 5— పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ నేడు చేసిన ప్రసంగంలో ఛండీగఢ్ విమాన సంఘటన ఎట్ల తీవ్రమైన ఆందోళన వ్యక్తంచేశాడు

"మిత్రం దేశాన్ని విడిచి పారిపోయి వస్తున్న ఒక్కొక్కరు గనిదుర్ఘటన గురించి ప్రస్తావించ తలచాను. గనినుంచి ఏటినీ తోడివేసే పని కొనసాగుతున్నది

పెద్దమొత్తదేశాలు, దేశంలో పేదా పంచుకుల ఈ కార్యక్రమానికి తోడ్పడే ఏమి తం ముందుకు వచ్చాయి" అని ఆయన ప్రసంగంలో పేర్కొన్నాడు.

మూలపడిన వంద చేనేత సంఘాల పునరుద్ధరణ: రాష్ట్రమంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జనవరి 5—మూలపడిన వంద ప్రాథమిక చేనేతసహకార సంఘాలను 21 లక్షల రూపాయలు అప్పుచేసి పునరుద్ధరించబడుతున్నట్టు చేనేత శాఖ మంత్రి శ్రీ కె. వి. కేశవులు చెప్పారు. వీటిలో కృష్ణాజిల్లాలోని అయిదు సంఘాల పునరుద్ధరణకు లక్ష రూపాయలు వ్యయం చేస్తున్నట్టుకూడా ఆయన చెప్పాడు.

క్రితం సంవత్సరం కొత్తగా ఏర్పడిన రాయలసీమ అపెక్స్ హాండ్‌లూమ్ వీవర్స్ లో అవరేటివ్ సొసైటీ ఇక్కడ ప్రకాశంరోడ్డులో ఏర్పాటుచేసిన 20 వ విక్రయశాలను మంత్రి కేశవులు నేడు ప్రారంభోత్సవం చేశాడు.

కొత్త విక్రయశాలను ఏర్పాటు చేయకోవడానికి ఇంతకుముందే వాగ్దానంచేసిన రెండు లక్షలుకాక. వచ్చే మార్చి తర్వాత విడుదలచేసే విధంగా మరి రెండు లక్షలు రాయలసీమ కేంద్రసహకారికియమ్మన్నట్టు ఈ సందర్భంగా శ్రీ కేశవులు ప్రకటించాడు.

చేనేత పారిశ్రామికులకు మామిలేని పేదలతోపాటు ఇళ్ళ స్థలాలు ఇప్పించి, ఒక రాష్ట్ర స్థాయి ఫెథరేషన్ ఇప్పు నిర్మించి ఇచ్చే ఆలోచన ప్రభుత్వం దృష్టిలో వున్నదని మంత్రి చెప్పాడాడు.

ప్రారంభోత్సవ సభకు విజయవాడ వాణిజ్యమండలి అధ్యక్షుడు శ్రీ పచ్చి కలపాటి వెంకటయ్య అధ్యక్షత వహించారు. సొసైటి ఉపాధ్యక్షుడు శ్రీ పిట్టా పెదవెంకటస్వామి స్వాగతం పలికారు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. మహదేవప్ప మంత్రికి స్వాగతవచనం సమర్పించారు. సొసైటి కార్యదర్శి శ్రీ ఇ. వి. బలరామ్, శ్రీ జె. సౌమిత్రి అహూతులకు స్వాగతం చెప్పారు.

అంతకుముందు శ్రీ కేశవులు గిన్నె పరంలో ఎట్టిపుడుగుల గ్రుట్టు తయారు చేసే కేంద్రాన్ని, హనుమాన్ జంక్షన్‌లో కండెలుచుట్టే కేంద్రాన్ని ప్రారంభించి వచ్చాడు

ఇటీవల ఉట్టోను విపర్యంలిన ప్రముఖ ఉర్దూ దినపత్రిక అజాన్ కరాచీ పంజాబ్ ప్రాంతీయ ప్రభుత్వం విడుదలించి నట్టు కరాచీ వార్త.

రాష్ట్రపతి ప్రసంగం

(1 వ పేజీ తరువాయి)

ల్యాకి పుందని శ్రీ అహ్మద్ చెప్పడం జరిగింది.

ప్రసంగం వివరాలు

అంతర్జాతీయంగా వున్న అస్థిర పరిస్థితులద్వారా క్రమశిక్షణతో, అప్రమత్తంగా వుండవలసిందిగా రాష్ట్రపతిఫక్రుద్దీన్ అలీ అహ్మద్ విజ్ఞప్తిచేశారు.

భారత ఉపఖండంలో, పొరుగుదేశాలలో ఆ విధమైన పరిస్థితులున్నాయని, దేశంలో ఎచ్చిన్నకరశక్తుల ప్రమాదం కొనసాగుతున్నదని ఆయనఉద్బాటించారు.

బంగ్లాదేశ్‌లో సుస్థిరమైన, ఎదిగేటమైన స్వతంత్ర ప్రభుత్వం వుండాలని, దానిలో పనిచేయగల పరిపాలనా శాంతియుతంగా వుండాలన్న ఇండియా కోర్కెను పునరుద్ఘాటిస్తూ, దానిలోనే అల్పసంఖ్యాకుల ప్రజల సంక్షేమం ప్రమోదనాలకు రక్షణ వుందని కూడా శ్రీ అహ్మద్ ఉద్బాటించారు.

ఈ విధానాన్నే కొనసాగించాలని, కుల మత వర్గ విభేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు కల్పించాలని బంగ్లాదేశ్ కూడా కోరుతున్నదని ఆయన అన్నాడు.

షేక్ ముజిబుర్ రహ్మాన్, ఆయన కుటుంబ సభ్యులు, సహచరుల దారుణ హత్యవల్ల ఇండియా తీవ్రమనస్తాపాన్ని దిగ్భ్రాంతిని పొందినప్పటికీ, బంగ్లాదేశ్‌లో ఇటీవలి పరిణామాలను ఆ దేశ అంతరంగిక వ్యవహారంగానే ఇండియా పరిగణిస్తున్నదని ఫక్రుద్దీన్ అన్నారు.

బంగ్లాదేశ్‌పై ఇండియా వైఖరికి సంబంధించి కొందరు చేస్తున్న దుష్ప్రచారంవల్ల ఆయన విచారం వ్యక్తం చేశాడు.

ఇండియాకు అంతర్జాతీయంగా గల సంబంధాలను రాష్ట్రపతి స్పష్టంగా సమీక్షిస్తూ, విరాళవహమైన పాకిస్తాన్ వైఖరి కారణంగా సిమ్లా ఒప్పందం పురోగతి మందకొడిగా వున్నదనుకు విచారం వ్యక్తంచేశాడు.

సోవియెట్ యూనియన్‌తోను, ఇతర తూర్పుయూరప్ దేశాలతోను, నేపాల్, భూటాన్, ఇరాన్, బర్మా, ఆఫ్ఘనిస్తాన్‌లతోను పెరుగుతున్న సంబంధాలను ఆయన ప్రస్తావించాడు.

"అమెరికాతో విద్యాజ్ఞానాత్మకమైన, అవగాహనల సంబంధాలను కొనసాగిస్తున్నాం. శాంతి, సుస్థిరత, సహకారాలను పటిష్టంచేసే దృష్టితో ఇండియా, అమెరికాలు ఒకరినొకరు అర్థంచేసుకోవాలి"అని ఆయన అన్నారు.

కొత్తగా సభ్యుల ప్రమాణస్వీకారం

న్యూఢిల్లీ, జనవరి 5— పార్లమెంటు సభ్యులుగా సోమవారం నేడు లోకసభలో కొత్తగా సభ్యులు శ్రీ పహేదా, సంస్థా కాంగ్రెసు సభ్యుడు శ్రీ అర్ డి. పాండే ఇంకా పెంచెంబో సభ్యుడు శ్రీ ఎల్ బా కాంగ్రెసు సభ్యుడు శ్రీ జర్వార్ హుస్సేన్ వున్నారు.

పార్టీలు

దొంగను దొరను చేసిన అతిప

"చెయ్యి-చెయ్యి-ఎదో ఒక పని చెయ్యాలి చేసేనా, ఏమి చేసేనా, ఏదేరా పైచెయ్యి..." అదే లక్ష్యం ఆ అనాథ యువకుడికి... ఏ అంగం. హుషారుగా అటును పాడుతూ అందినదాన్ని కాజేస్తూ. అరలీ కడుపు నింపుకుంటూ హాయిగా బ్రతికేస్తూండే వాడు.

అలాంటివాడికి ఏ అందాల చిలక తగిలింది. ఏ పాడు దొంగబుద్ధి పుట్టిందో-అంటూ దీవించుకుంది. అందానికి మురిసినా, అతగాడి దొంగపనులకు అసహ్యించుకున్నా. అతని మనసు వెన్నలాంటిదని గ్రహించుకుంది. అందుకే తనకు తెలియకుండానే తన మనస్సును అప్పజెప్పుకుంది. అతడి దొంగబుద్ధి మార్చింది. పంచిగా, మనిషిగా బ్రతికమంది. హీరోలా తయారయ్యాడు అతడు అందాడు. నిజాన్ని పడుగు

"నిజం నిద్రపోదు"లో రామకృష్ణ, పద్మత

వరచి. సంపంలో పరాగా బ్రతుకులు పొగించే నిజమైన దొంగ బ్రతుకులను ఉతికి, కడిగి ఎండబెట్టడానికి నడుంకట్టాడు. ఈ "హీరో" చేతిలో పడే లక్షణ పడుల చిత్ర జీవితాలు చూడాలంటే మనం శ్రీ విజయలక్ష్మీ నరసింహ ప్రొడక్షన్స్‌వారి 'నిజం నిద్రపోదు'లో చూడాలి

రాజశ్రీ కథ, మాటలు, పాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం నిర్వహించిన ఈ చిత్రంలో ఎమ్మెల్యే. మధుకృష్ణమూర్తి, గిరిజ, అల్లు రామలింగయ్య, రాళ్ళపల్లి, మురళీమోహన్, జ్యోతిలక్ష్మి, అపోలోబాబు. ఇయన పాలిని మొదలగువారు నటించారు.

సత్యం సంగీతం. రోమన్ కళ. చదువుకోవలసిన. పాటలు కూడా విశ్వనాథం. టి. గోవిందరాజులు విశ్వాత.

వార్తలలోని వ్యక్తి

శ్రీ ఎన్. జి. గోరె

పార్లమెంటు ఉభయసభలలో సమైక్యంగా నడిచేయడానికి వీలుగా పాతకాంగ్రెసు, జనసంఘ్, లోక్‌దళ్, సోషలిస్టు పార్టీ, జనతాప్రజాపార్టీ ఎర్పడిన ఎన్నికల పదవ్యాపారాలు పోటీలను పార్టీ వాయిదా శ్రీ ఎన్. జి. గోరే మన దేశంలో వార్తా పెంటలు ప్రచార్యా వ్యాప్తి గురించి ఏ దేశ విదేశాలలో ప్రచారపడుతున్న పదంచుకుంటు ఎలోకంగా అందించాడు.

మన ప్రతిపక్ష వాయిదులలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో పంచాల్సిన విశ్వాసంవుంది. ప్రజాస్వామ్యంగా, హేతుబద్ధంగా ఆలోచించగలిగిన కొద్ది మందిలో శ్రీ గోరే ఒకరు. ఏ పార్టీలో వున్నా, తీవ్రవాద స్వభావంకంటాడు కాదు శ్రీ గోరె

'లా' డిగ్రీ తీసుకున్న తరువాత శ్రీ నారాయణ్ గణేష్ గోరె రాజకీయ రంగంలో ప్రవేశించాడు. 1930లో ఉప్పు సత్యాగ్రహం ప్రవేశంతో రాజకీయ రంగంలో ప్రవేశించిన శ్రీ గోరె అప్పటినుంచి అనేక పార్టీ మారుతూ వచ్చాడు.

1955లో గోవాలో సత్యాగ్రహం జరిపిన భారతీయ పరిషత్తు మొదటి జట్టుకు శ్రీ గోరె నాయకత్వం వహించాడు అనందర్భంలో అయన అరెస్టు అయ్యాడు. అయన రెండు పంచత్సరాలు జైలులో వున్నాడు కూడా. తన రాజకీయ జీవిత ప్రారంభంలోనే గాంధీజీ సిద్ధాంతాలకు ప్రభావితుడైన శ్రీ గోరె ఉప్పు సంపు కొనుగోలు పార్టీ, ప్రజా సోషలిస్టు పార్టీ, సోషలిస్టుపార్టీల మధ్య ఎన్ని సార్లు మారినా సోషలిస్టు సిద్ధాంతంలోమాత్రం ఆయన విశ్వాసం సన్నగిల్లలేదు

శ్రీ గోరెకు ధైర్యం మెక్కువ. ప్రచారమంటే అయిష్టం. సోషలిస్టు సాహిత్యాన్ని ఎడుస్తూ లాగా అధ్యయనం చేశాడు. రాజకీయంగా నిజాయితీపరుడని ఖ్యాతి. ఏ పార్టీలోనివారైనా అయనను వ్యక్తిగతంగా అభిమానిస్తారు. గౌరవిస్తారు.

—టి.

కన్నబిడ్డకోసం తండ్రి అగచాట్లు

ఎలిజెబెత్, జనవరి 5— రెండు సంవత్సరాల వయస్సుగల భారతీయ బాలుడికి గుండె ఆపరేషన్ చేయక తప్పదు ఆ బాలుడి ప్రాణాలను కాపాడుకోవాలి అయితే తండ్రి ఇక్కడకు వచ్చాడు. ఆపరేషన్‌కు ఎనిమిది రాత్రుల అవసరం. ఈ మొత్తాన్ని సంపాదించేందుకు ఇక్కడకు వచ్చాడు.

ఆ బాలుడి పేరు దినేష్ ఆరోరా. తండ్రి అశోక్ ఆరోరా వారిద్దరు కడచిన జూన్‌లో ఇక్కడకు వచ్చారు. అంతపెద్ద ఆపరేషన్ చేసే సౌకర్యాలు ఇండియాలో లేవు.

ఆపరేషన్ చేయకపోతే వాడు నెలలకంటె మించి బ్రతకడం అనంతవనని డాక్టర్లు చెప్పారు.

వారిద్దరు ఒక బంధువు ఇంట్లో వుంటున్నారు. ఆపరేషన్ అప్పులకై విరాళాలను ప్రతి ఒక్కరిని—డాక్టర్లు, అస్పత్రులు, వర్తకులు, ప్రభుత్వ సంస్థలను కోరుతున్నారు.

7 వ తరగతి కామన్ పరీక్షల వాయిదా అవసరం

రాష్ట్ర విద్యా శాఖ గత ఆగస్టు 20న చేసిన ఉత్తర్వులో 1976 మార్చి నెలలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించ తరగతి కామన్ పరీక్షలు జరుగుతాయని, ఇంగ్లీషు ప్రశ్నపత్రం పంపిణీ జిల్లాలలో రీజనల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఇంగ్లీషువారి పేరులో పుండుంచుతామని పేర్కొన్నారు.

గుంటూరు జిల్లా విద్యాధికారి గత నెల 17న చేసిన ఒక ప్రకటనలో 7వ తరగతి కామన్ పరీక్ష జిల్లాస్థాయిలో ఫిబ్రవరిలో జరుగుతుందని, అన్ని విషయాల ప్రశ్నపత్రాలు పాత మోడల్ (75 శాతము పరీక్ష మోడల్)లో వుంటాయని పేర్కొన్నారు. ఆయన అదే నెల 22 న చేసిన ప్రకటనలో ఇంగ్లీషుప్రశ్నపత్రం మాత్రం రీజనల్ ఇన్‌స్పెక్టర్వారు (బెంగుళూరు) మోడల్ లో వుంటుందని తెలిపారు

ఈ ప్రకటనలు ఇటు ఉపాధ్యాయులను, అటు విద్యార్థులను ఆందోళన కలిగిస్తున్నవి. రాష్ట్ర విద్యా శాఖ పరీక్ష విధానం విషయంలో విద్యాసంవత్సరం ప్రారంభంలోనే సరిఅయిన నిర్ణయం తీసుకొని, దానిని అమలుజరిపితే ఎక్కడి విషయంలో ఎలాంటి సందేహం తలెత్తడంవలనికి అవకాశంవుండదు. ఈవిధంగా సంవత్సరం మధ్యలో మార్పుచేస

ఫాసిస్టు శక్తులపట్ల అప్రమత్తత: ప్రధాని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 4— హింసాపూరిత వాతావరణాన్ని సృష్టించడం ద్వారా దేశాన్ని దుర్బలం చెయ్యడానికి ప్రయత్నించే శక్తులను నిర్మూలించే నిమిత్తం ప్రజలు కృతనిశ్చయులు కావాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు విజ్ఞప్తిచేశారు.

ఇక్కడి విజ్ఞాన భవన్‌లో ఎల్. ఎన్. మిశ్రాస్మరణచిహ్నంగా ఏర్పరిచిన ఫౌండేషన్ వ్యతిరేక సభలో ప్రసంగిస్తూ ప్రధాని ఈ విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసు అధ్యక్షురు శ్రీ బరువా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ వి. సి. శుక్లా కూడా ఈ సభలో ప్రసంగించారు.

దేశంలో ఫాసిస్టు శక్తులను అంతం చెయ్యడానికి అవసరమైతే ప్రాణ త్యాగానికి కూడా మనం సిద్ధం కావాలని ప్రధాని అర్థోపించారు.

దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను పరిరక్షించుకొనవలసిన బాధ్యత ప్రజలపైనే వున్నదని, కాంగ్రెసువాదులు మాత్రమే కాక, హింసను, అవస్థ్యవాదాలను, విద్వేషవ్యాప్తిని వ్యతిరేకించే వారందరూ సంఘటితం కావాలని, అప్పుడే ఈ దుష్ట శక్తులను త్రుంచివేయడం సాధ్యం కాగలదని ప్రధాని అన్నారు.

అయితే, ఎవరికి వారు చట్టాలను త్రోసిరాజని వ్యవహరించాలన్నదే తన అభిప్రాయం కాదని, హింసను, అవస్థ్యవాదాలను, విద్వేషవ్యాప్తిని వ్యతిరేకించే వారందరూ సంఘటితం కావాలని, అప్పుడే ఈ దుష్ట శక్తులను త్రుంచివేయడం సాధ్యం కాగలదని ప్రధాని అన్నారు.

అయితే, ఎవరికి వారు చట్టాలను త్రోసిరాజని వ్యవహరించాలన్నదే తన అభిప్రాయం కాదని. అటువంటి శక్తులు తలెత్తి దేశాన్ని అవకాశ మిచ్చే యోధన దోరణులను ప్రతిఘటించాలన్నదే తన అభిప్రాయమని ప్రధాని అన్నారు.

యువతరాన్ని తప్పుత్రోవన పట్టించడం ద్వారా దేశాన్ని దుర్బలం చెయ్యడానికి ఈ శక్తులు కృషి చేస్తున్నాయని ఆమె అన్నారు.

"హింసమహింసతో ప్రతిఘటించడం కాని, దుష్ప్రచారానికి జవాబుగా అంతకు మించిన దుష్ప్రచారానికి దిగడం కాని మన అభిమతం కానేకాదు. హింసను అహింసతోనూ, అసత్యానికి సత్యం తోడు మనం సమాధానమిస్తాము' అని ప్రధాని పేర్కొన్నారు.

ప్రతిపక్షాలన్నీ ఉద్దేశ పూర్వకంగానే దేశాన్ని దుర్బలం చెయ్యడానికి ప్రయత్నిస్తున్నాయనడం సమంజసమని కాదని, అయితే కొన్ని విదేశాలు ప్రజాస్వామ్యంపట్ల ఒక్కసారిగా అభిమానం ఎందుకు పుట్టుకు వచ్చిందన్న విషయాన్ని పరిశీలించవలసి వీరికి వ్యవధి కాని, అభిలాష లేదని ఆమె అన్నారు.

ప్రతిపక్షాలు బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నాయని ప్రధాని ఆరోపించారు.

శ్రీ ఎల్. ఎన్. మిశ్రా మరణం సాధారణ మరణంకాదు. దుష్టకుట్రతో సంభవించినదని ఆమె అన్నారు.

శ్రీ బరువా ప్రసంగిస్తూ శ్రీ మిశ్రా మృతికి పాల్పడినవారు కారణమని, వీటిని పట్టుపెట్టడానికి అన్ని వర్గాల ప్రజలు దీక్షవహించాలని అన్నారు.

దేశభద్రతకు ముప్పు తెచ్చే శక్తులు

ప్రధాని హెచ్చరిక

న్యూఢిల్లీ, జనవరి 4— దేశంలోనూ, విదేశాలలోనూ వున్న కొన్ని శక్తులు మన భద్రతకు తెగ్గ పెడుతున్న ప్రమాదాన్ని ఎదుర్కొనడానికాను దేశంలో క్రమశిక్షణ, సమైక్యత వెల్లివిరిసే వాతావరణాన్ని సంపాదించవలసిందిగా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు ఉద్బోధించారు.

పార్లమెంటు సమావేశాలసందర్భంగా నేడుజరిగిన కాంగ్రెసుపార్లమెంటరీపార్టీలో ప్రసంగిస్తూ ప్రధాని ఈ ఉద్బోధ చేశారు.

దేశానికి ప్రమాదాన్ని తెచ్చిపెట్టడానికి ఎడతెగని ప్రయత్నాలు చేస్తున్న శక్తులు కొన్ని వున్నాయని, అందువల్ల నిరంతరం గస్తీలో వుండిరావడం అత్యవసరమని ఆమె అన్నారు.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి అనేక సంవత్సరాలైనా, విదేశీ పరిశీలకులు ప్రచురించిన వాటికే ఎక్కువ ప్రాధాన్యమిచ్చే పోకడ ఇప్పటికీ ఇంకా వుండడం విచారకరమని ఆమె పేర్కొన్నారు.

ప్రతిపక్షాలన్నీ ఉద్దేశ పూర్వకంగానే దేశాన్ని దుర్బలం చెయ్యడానికి ప్రయత్నిస్తున్నాయనడం సమంజసమని కాదని, అయితే కొన్ని విదేశాలు ప్రజాస్వామ్యంపట్ల ఒక్కసారిగా అభిమానం ఎందుకు పుట్టుకు వచ్చిందన్న విషయాన్ని పరిశీలించవలసి వీరికి వ్యవధి కాని, అభిలాష లేదని ఆమె అన్నారు.

ప్రతిపక్షాలు బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నాయని ప్రధాని ఆరోపించారు.

శ్రీ ఎల్. ఎన్. మిశ్రా మరణం సాధారణ మరణంకాదు. దుష్టకుట్రతో సంభవించినదని ఆమె అన్నారు.

శ్రీ బరువా ప్రసంగిస్తూ శ్రీ మిశ్రా మృతికి పాల్పడినవారు కారణమని, వీటిని పట్టుపెట్టడానికి అన్ని వర్గాల ప్రజలు దీక్షవహించాలని అన్నారు.

శిశు సంక్షేమ కార్యక్రమాలకు 60 లక్షల డాలర్లు

వచ్చే అయిదు సంవత్సరాలలో యునిసెఫ్ సహాయం

విశాఖపట్నం, జనవరి 4— దేశంలో సమగ్ర శిశు సంక్షేమ వర్తమానులకు తోడ్పడడానికి వచ్చే అయిదు సంవత్సరాలలో ఐక్యరాజ్య సమితి శిశు సంక్షేమ సంస్థకు 60 లక్షలడాలర్లు కేటాయించినట్టు జాతీయ హోమ్ సైన్స్ సంఘ అధ్యక్షురాలు శ్రీమతి పి. వెల్వీదాస్ నేడిక్కడ ప్రకటించారు.

సైన్సు కాంగ్రెసు మహాసభల సందర్భంగా "గ్రామాలలో విద్య, ఆరోగ్యం, పౌష్టికాహారం అంశం సమస్యపై జరిగిన గోష్ఠిలో మాట్లాడుతూ ఆమె ఈ విషయం వెల్లడించారు. ఈ పథకాన్ని గ్రామీణ, గిరిజన, పట్టణ ప్రాంతాలలో అమలు జరుపుతారు. ఆరు సంవత్సరాలలోపు వయస్సు గల 130 లక్షలమంది పిల్లలకు ఈ పథకం అమలు జరపాలని ఉద్దేశించారు. 43 లక్షల మంది గర్భిణీ స్త్రీలకు, పిల్లల తల్లులకు, 15 నుంచి 45 సంవత్సరాల మధ్య వయస్సుగల స్త్రీలకు కూడా ఈ పథకం అమలుజరపాలని ఉద్దేశించారు.

ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం రూపొందించింది.

23 నెలల తరువాత ఇంగ్లీషు ఉత్తర్వులకు తెలుగు అనువాదాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 4— ఇరవైమూడు నెలల క్రితం ప్రభుత్వం జారీచేసిన ఇంగ్లీషు ఉత్తర్వులకు తెలుగు అనువాదం, జనవరి ఒకటవ తేదీన ప్రచురించిన గెజిట్‌లో అచ్చయింది.

ఆదివిరంగా, 16 నెలల క్రితం జారీ అయిన ఉత్తర్వులకు కూడా తెలుగు అనువాదం అందులో ప్రచురించారు.

మూడు మిల్లులో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు నిర్ణయిస్తూ, ఫిబ్రవరి 2, 1974న జారీ చేసిన ఉత్తర్వులు ఇప్పుడే తెలుగులో వచ్చాయి. అయితే, ఆ వేతనాలను సవరిస్తూ 1975 జూలై 5వ తేదీన మరొక ఉత్తర్వు జారీ అయింది.

అదే విధంగా వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలు నిర్ణయిస్తూ, 1974 ఆగస్టు 30న ఉత్తర్వులు జారీ అయ్యాయి కూడా.

1974 ఫిబ్రవరి 11 వ తేదీన, 1974 ఆగస్టు 30 వ తేదీన జారీ అయిన ఈ రెండు ఉత్తర్వులు ఇప్పుడు మళ్ళీ తెలుగులో అనువాదంతో జారీ చేయడంవల్ల వాటిని సవరిస్తూ ఇటీవలే కాలంలో వచ్చిన ఉత్తర్వులు అందుకున్న కార్మికులకు, యజమానులకు మధ్య తగాదాలు వచ్చే ప్రమాదం వుంది.

పైగా, కనీసవేతన ఉత్తర్వులు గెజిట్‌లో ప్రకటించిన తేదీనుంచి అమలులోకి వస్తాయని వ్యవస్థగా పేర్కొనటంవల్ల, 1976 జనవరి ఒకటవ తేదీనుంచి అమలులోకి వస్తాయనే దురభిప్రాయం కలిగే అవకాశం వుంది.

జనవరి 1వ తేదీన తమకు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేయడానికి వచ్చిన అసంఖ్యాకమైన ప్రజలలో ఒక బారికతో రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ దంపతులు

గ్రామీణ, గిరిజన ప్రాంతాలకు రోడ్లనిర్మాణంలో ప్రాధాన్యం

హైదరాబాద్, జనవరి 4— గిరిజన ప్రాంతాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ గ్రామీణ ప్రాంతాలలో రోడ్డు సౌకర్యాలను త్వరితగతిన అభివృద్ధి పరచాలని కేంద్ర రవాణా, షిప్పింగు వ్యవహారాల మంత్రి శ్రీ హెచ్. ఎమ్. త్రివేది నేడు అభ్యర్థించారు.

ఇండియన్ రోడ్ కాంగ్రెసు 36వ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ త్రివేది ఈ మాదన చేశారు.

గ్రామీణ రోడ్లను క్రమంగా జాతీయ రహదార్లతో అనుసంధించడం జరగాలని దీనివల్ల అని దేశానికి కార్యక్షమతైన ఆస్తిగా పరిణమించగలదని ఆయన అన్నారు.

పొదుపుగా, తక్కువ వ్యయంతో రోడ్ల నిర్మాణానికి కృషి జరగాలని కూడా ఆయన అన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో రోడ్ల అవసరతను ప్రభుత్వం గుర్తించినందువల్లనే అయిదవ ప్రణాళికలో 500 కోట్లు కేటాయించబడినవని. ఈ సొమ్ము పక్షపాతంగా అర్హులయ్యేటట్టు చూడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపై ఉన్నదని ఆయన అన్నారు. నిర్మాణంలో వున్న రోడ్ల పనులు సమర్థంగా జరగడానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు ఉండాలని కూడా ఆయన సూచించాడు.

ప్రమాణాల పరిరక్షణకుగాను వివిధ పథకాలకయ్యే ఖర్చులో ఒక శాతం మొత్తాన్ని కేంద్రం కేటాయిస్తున్నదని ఈ అవకాశాన్ని రాష్ట్రాలు వినియోగించుకుని కృషిచెయ్యాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పార్లమెంటులో జనతా ఫ్రంట్ ఏర్పాటు

శ్రీ ఎన్.జి. గోరె ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 4— పార్లమెంటు ఉభయ సభలలో సమైక్యంగా పనిచేయడానికి వీలుగా పాత కాంగ్రెసు, జనసంఘ్, భారతీయలోకదళ్, సోషలిస్టు పార్టీలలో కూడిన జనతాఫ్రంట్ ఏర్పడినట్టు సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఎన్. జి. గోరే నేటి రాత్రి ప్రకటించారు.

నేటి ఉదయం జరిగిన ఆ పార్టీల నాయకుల సమావేశంలో ఈ మేరకు నిర్ణయంచేశారు.

మలగాసి ప్రెసిడెంటుగా కెప్టెన్ రట్సిరక ప్రమాణ స్వీకారం

టనానరివే, జనవరి 5— మలగాసి రిపబ్లిక్ ప్రెసిడెంటుగా కెప్టెన్‌గా రట్సిరక నిన్న పదవీ ప్రమాణ స్వీకారం చేశారు.

డిసెంబరు 21 వ తేదీన ప్రజాభిప్రాయ సేకరణలో నూతన రాజ్యాంగాన్ని ప్రజలు ఆమోదించినట్టు వెల్లడైన అనంతరం ఆయన నిన్న ప్రమాణ స్వీకారం చేశారు.

అణు విచ్ఛిత్తి పరికియపై నూతన సిద్ధాంతం

విశాఖపట్నం, జనవరి 4— పరమాణువు చేదించబడినపుడు అదిరెండు వేరొక శకలాలుగాను, రెండు అదుపైన శకలాలుగాను విడిపోవడం కూడా సంభవమని ఒక కొత్త సిద్ధాంతాన్ని బొంబాయిలోని బాబా అణు పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు కనిపెట్టారు.

అణువు విచ్ఛిన్నమైనపుడు ఒక తేలిక శకలంగాను, రెండు అదుపైన శకలాలుగాను మాత్రమే విడిపోవడం సంభవమని ఇంతవరకు భావించడం జరుగుతున్నది.

బాబా అణు పరిశోధన కేంద్రానికి చెందిన డాక్టర్ కటారియా ఈ విషయం వెల్లడించారు. అణు విచ్ఛిత్తికి సంబంధించి జరుగుతున్న పరిశోధనలకు ఈ అంశం ఒక కొత్త దృక్పథాన్ని కల్పించగలదని ఆయన అన్నారు.

ఇండియన్ నేషనల్ సైన్సు అకాడమీ యువశాస్త్రవేత్తలకు ఇచ్చే అవార్డును శ్రీ కటారియా స్వీకరించారు. అణువిచ్ఛిత్తికి సంబంధించిన ఈ కొత్త అంశంపై బాబా అణుపరిశోధన కేంద్రంలో పనిచేస్తున్న శాస్త్రవేత్తలు ప్రయోగాలు జరుపుతున్నారని ఆయన వెల్లడించారు. ఈ పరిశోధనలు అణు రియాక్టర్ల నిర్మాణంలో తోడ్పడగలవని అన్నారు.

గుంటూరులో ఫిబ్రవరి 6వ తేదీనుంచి బ్యాడ్మింటన్ పోటీలు

ఆంధ్రసంఘ కార్యవర్గం నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, జనవరి 4— ఆంధ్ర బ్యాడ్మింటన్ షటిల్ ఛాంపియన్‌షిప్ పోటీలు గుంటూరులో ఫిబ్రవరి ఆరు నుంచి ఎనిమిదవ తేదీవరకు జరపాలని ఆంధ్ర బ్యాడ్మింటన్ (షటిల్) సంఘ కార్యవర్గం నిర్ణయించింది. కార్యవర్గ సమావేశం నిన్న ఇక్కడ ఆంధ్రప్రదేశ్ పేపర్‌మిల్స్‌లో జరిగింది. రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి, సంఘ అధ్యక్షుడు శ్రీ డి. సుబ్రహ్మణ్యం సమావేశానికి అధ్యక్షత వహించారు.

పన్నెండు ఆంధ్ర జిల్లాలలోని దాదాపు బాలికలకు వేసవి శిక్షణ శిబిరం తెనాలిలో గాని, రేపల్లెలోగాని మే, జూన్ నెలలో నిర్వహించాలని కూడా నిర్ణయించారు.

జిల్లాలలో ఇండోర్ టోర్నమెంట్స్ నిర్వహణకు అడిటోరియంలను నిర్మించవలసిందని రాష్ట్ర ప్రభుత్వానికి తిరుపతి దేవస్థానానికి విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ సంఘానికి ఈ సంవత్సరం అనుబంధం చేయాలన్న సూచనను కూడా సమావేశంలో ఆమోదించారు.

ఈ తీర్మానాలను ప్రతిపాదించిన సంఘ కార్యదర్శి శ్రీ వి. భుజంగరావు సంఘ కార్యక్రమాలను వివరించారు

నాగపూర్‌లో ఐదు లక్షల గుప్త సంపద పట్టివేత

నాగపూర్, జనవరి 5— కాంట్రాక్టు ఒక వ్యాపార సంస్థపై ఎక్సైజ్ అధికారులు జరిపిన సోదాలలో అయిదు లక్షల రూపాయలు విలువగల బంగారం, అదనపు సుంకం ఎగ్గొట్టబడ్డాయి. ఈ సోదాలు గత శుక్రవారం ప్రారంభమయ్యాయి

హోర్డు అనే చోట జరిగిన సోదాలలో 148 కేజీల బంగారు బిస్కెట్లు, 1 కిలో బంగారం అదనపుసుంకం ఎగ్గొట్టబడ్డాయి.

విద్యుదుత్పత్తికి అన్ని రకాల వనరుల వినియోగం: సైన్సు కాంగ్రెసు గోష్ఠిలో విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విశాఖపట్నం, జనవరి 4— అత్యవసర సమస్యలను ఎదుర్కొనడానికి బొగ్గు నుంచి గ్యాస్ ఉత్పత్తి, గోబర్‌గ్యాస్, తక్కెర ఫ్యాక్టరీలను, అణు ఇంధనాన్ని విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి ఉపయోగించాలని సూచించడమైనది.

63వ సైన్సు కాంగ్రెసు మహాసభలో భాగంగా ఇక్కడ ఏర్పాటు చేసిన "ఇంధనం సమస్యలు-వాటి పరిష్కారం" అన్న సమస్యపై జరిగిన గోష్ఠిలో ప్రసంగించినవారు ఈ సూచనలు చేశారు.

అయితే, ప్రసంగించినవారు, ప్రత్యామ్నాయాల విషయంలో విన్నాభిప్రాయాలను వ్యక్తం చేశారు.

పూనాకు చెందిన శ్రీ డి. కె. మూర్తి, పనాజీకు చెందిన శ్రీ కె. ఎన్. చక్రవర్తి మాట్లాడుతూ బొగ్గు నిక్షేపాలు ఎక్కువగా వున్న దృష్ట్యా విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి బొగ్గును ఉపయోగించాలని సూచించగా, శ్రీ ఆర్. కె. శ్రీ వాస్తవ పరిణామ ప్రత్యామ్నాయం అయిన కర్ర అని సూచించారు. గోబర్ గ్యాస్ ఫ్యాక్టరీలను ప్రోత్సహించాలని కూడా శ్రీ మూర్తి సూచించారు.

మధ్యప్రదేశ్‌కు చెందిన శ్రీ ఎన్. ఎల్. జైన్ మాట్లాడుతూ గ్రామాలలో ఇంధనం సమస్యలకు గోబర్‌గ్యాస్ ఉత్పత్తి పరిష్కారమార్గంగా సూచించారు.

పూనాకు చెందిన శ్రీ ఎ. వి. చక్రవర్తి ప్రసంగిస్తూ చక్కెర ఫ్యాక్టరీల ద్వారా ఉత్పత్తిచేసే విద్యుచ్ఛక్తిని, స్వంత అవసరాలకోసం వ్యవసాయం అవసరాలకు, అనుబంధ పరిశ్రమలకు, పొదుగు ప్రాంతాలకు విద్యుత్ సప్లయి పనిమీద గింపుకొనవచ్చునని చెప్పారు. ఈ సందర్భంగా హనాయ్ దీవులలో చక్కెర ఫ్యాక్టరీలు ఇప్పటికే విద్యుచ్ఛక్తి గ్రిడ్‌లకు విద్యుత్ సప్లయి చేస్తున్నాయని చెప్పారు.

విద్యుచ్ఛక్తి, ఇంధనం కొరతవల్ల పెట్రోలు, ఎరువుల రవాణా పెరగడం వల్ల ప్రమాదంలో పడిన నీటిని అన్ని రూపాలలో తిరిగి వాడడానికి ప్రాధాన్యం ఇస్తున్నారని శ్రీ మూర్తి తెలియజేశారు.

ఇతర రకాల ఇంధనాలకంటే అణు శక్తి ఎక్కువ ఉపయోగకరమైనదని ఆయన అన్నారు దానికి కొరత ఏర్పడడం వుంటున్నారు.

రాజమండ్రిలో ఆర్యగురు వ. ఘ సేవకులకు సన్మానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, జనవరి 5— సర్వశ్రీ మేదూరి సత్యనారాయణ, నార్ని కేదారేశ్వరుడు, వి. దానిరాజు, డాక్టరు వి. దానిరాజు, డాక్టరు వి. సీతారామ భార్గవ సిహెచ్, సర్మరాజు, మిస్సన ధనియేల్ రోటరీ ఆశయాలకు అనుగుణంగా చేసిన సంఘ పక్షం గుర్తింపుగా వారిని స్థానిక రోటరీ క్లబ్‌లోపున 1వ 31వ తేదీ రాత్రి ఇక్కడి సమావేశంలో గౌరవించారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు మాజీ ఆంధ్ర రాష్ట్రమంత్రి, రాజమండ్రి మాజీ మునిసిపల్ చైర్మన్ డాక్టర్ ఎ. వి. నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

లయన్స్ క్లబ్ కార్యదర్శి శ్రీ సిహెచ్. వెంకట్రామయ్య స్వాగతం చెప్పారు. రాష్ట్ర పేపర్‌మిల్స్ కార్యదర్శి శ్రీ ఆర్. వి. మహేశ్వరి, సన్మానితులకు అవార్డులు బహూకరించారు శ్రీ జి. అధ్యక్షుడు శ్రీ ఆర్. కె. మహేశ్వరి కార్యదర్శి వివరించారు

సమావేశ అధ్యక్షులు డాక్టర్ ఎ. వి. నాగేశ్వరరావు సన్మానితులు కొనసాగించిన సమాజానికి చేస్తున్న సేవలను ప్రస్తుతించారు.

నేటినుంచి మాథ్యూ కమిషన్ విచారణ తిరిగి ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 5— మాజీ రైల్వే మంత్రి ఎల్. ఎన్. మిశ్రా మృతికి దారితీసిన సమస్తిపూర్ బాంబు ప్రేలుడు సంఘటనపై దర్యాప్తుగాను విచారణ జరిపిన మాథ్యూ కమిషన్ తన బహిరంగ విచారణను రేపటి నుంచి తిరిగి ప్రారంభిస్తుంది.

అరు నెలల విరామం అనంతరం ఈ విచారణ తిరిగి ప్రారంభమవుతున్నది.

ఈ బాంబు ప్రేలుడు సంఘటనలో గాయపడిన శ్రీ జగన్నాథ మిశ్రా రేవు కోర్టులో తన సాక్ష్యం ఇస్తారు. ప్రస్తుతం బీహారు ముఖ్యమంత్రిగా వున్న శ్రీ జగన్నాథ మిశ్రా స్వర్గీయ ఎల్. ఎన్. మిశ్రా కనిష్ఠ సోదరుడు.

ఇంతవరకు ఈ కమిషన్ 18 మంది సాక్షులను విచారించింది.

రంగూన్ సమీపంలో పడవ మునక: 12 మంది మృతి

రంగూన్, జనవరి 5— రంగూన్‌కు ఆగ్నేయంగా వున్న డెల్టా ప్రాంతం పట్టణంలో మైనస్ రెండంతస్తుల పడవ మునిగిపోవడంతో 12 మంది జలసమాధి అయినట్టు, పందొమ్మిది గల్లంతు అయినట్టు నిన్న వెల్లడైంది.

పడవ తల్కిందులు కావడానికి ముందు పెద్ద ప్రేలుడు సంభవించింది.

అక్రమంగా కలపరవాణాచేసిన ఇద్దరికి జరిమానాలు

భద్రాచలం, జనవరి 5— అటవీ ప్రాంతంనుంచి అక్రమంగా కలపను తరలించిన నేరానికిగాను ఇద్దరు కాంట్రాక్టర్లకు కొత్తగూడెం మునిసిఫ్ మేజిస్ట్రేటు 2500, 2000 రూపాయలు జరిమానాలు విధించారు. ఈ కలపను తీసుకొని పోతున్న లారీని ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నది. రేంజి ఆఫీసర్ శ్రీ నారాయణస్వామి ఈ కేసును దాఖలుచేయగా, అసిస్టెంట్ కన్సర్వేటరు జి. ఎన్. శర్మ, టి. రాజారావు దర్యాప్తు జరిపారు.

సామాన్యుని అవసరాలకు సైన్సు

న్యూఢిల్లీ, జనవరి 5— సామాన్యుని అవసరాలకు సైన్సును వినియోగించవలసిన అవసరంపై రాష్ట్రపతి భవన్‌లోపల జరిగిన సమావేశంలో సమావేశమైన సమయంలోనే, శక్తి ఉత్పాదనలో కొత్త పనిముట్లను కనుగొని అభివృద్ధిపర్చవలసిన అవసరత కలదని రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ పేర్కొనాలనుకున్నారు.

ఆయన పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తూ పనిముట్ల అభివృద్ధికిగల ప్రాముఖ్యాన్ని గుర్తించడం జరిగిందని, వివిధ రంగాలలో అందుకు పరిశోధనలు తీవ్రంగా జరుగుతున్నవని అన్నారు.

బయో-గ్యాస్ ప్లాంట్స్‌ను, సూర్యరశ్మిని ఇంధనశక్తిగా ఉపయోగించుకొనడానికి ప్రాముఖ్యం ఇస్తున్నట్టు కూడా రాష్ట్రపతి పేర్కొన్నారు.

ఇండియా ప్రయోగించిన తొలి ఉపగ్రహం "ఆర్యభట"ను నిర్మించినందుకు భారతీయ శాస్త్రవేత్తలు, ఇంజనీర్లను శ్రీ ఫక్రుద్దీన్ అభినందించారు.

రాష్ట్రంలో కళా సంస్థల ప్రతినిధుల సమావేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 5— ప్రజలలో కళాశిక్షణను పెంపొందించడానికి, కళా విషయకమైన కార్యక్రమాలను ప్రోత్సహించడానికి గైకొనవలసిన చర్యలను గురించి చర్చించడానికై రాష్ట్రంలోని కళా సంస్థల ప్రతినిధుల సమావేశాన్ని రాష్ట్ర లలిత కళా అకాడమీ రేపు ఏర్పాటు చేసింది.

విద్యామంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు ప్రారంభిస్తారు.

ఈ నెల ఏడవ తేదీన జరిగే పరిషత్ కళాకారుల సమావేశాన్ని మంత్రి శ్రీ రాజం శ్రీరామమూర్తి ప్రారంభిస్తారు.

కాంగ్రెసులో ఇద్దరు ఎం. పి.ల చేరిక

న్యూఢిల్లీ, జనవరి 4— ఇండిపెండెంటు పార్లమెంటు సభ్యుడు శ్రీ డి. వై. పాటిల్ (సహారాష్ట్ర), శ్రీ ఎ. డి. రణజిత్‌సింగ్ (మధ్యప్రదేశ్) నేడు కాంగ్రెసు పార్టీలో చేరారు.

ఇదిక్కడ ప్రెస్టిజ్‌లో జరిగిన దుర్ఘటన వల్ల కేంద్ర విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ ఎం. ఎస్. గోసింగ్ బయటికి తన తీవ్ర విచారాన్ని వ్యక్తం చేసినట్టు కేంద్రం వార్త.

ఆహారంకల్తీ నిరోధానికి వైద్య శాఖలో ప్రత్యేక విభాగాలు

పార్లమెంటు సంయుక్తసంఘం సిఫారసు

న్యూఢిల్లీ, జనవరి 5— ఆహార కల్తీ నిరోధక చట్టాన్ని ఎటిష్టంగా అమలుజరిపేందుకుగాను అన్ని రాష్ట్రాలలో వైద్యశాఖ డైరెక్టర్ పర్యవేక్షణాక్రింద ప్రత్యేకంగా ఆహార విభాగాలను ఏర్పాటుచేయాలని పార్లమెంటు ఉభయసభల కమిటీ సిఫారసు చేసింది.

పెద్ద నగరాలలో మినహా కల్తీ నిరోధక చట్టాన్ని అమలుజరిపే బాధ్యత స్థానిక సంస్థలకు అప్పగించరాదనికూడా సూచించింది.

1974 ఆహార కల్తీ నిరోధక (సవరణ) బిల్లుపై కమిటీ నేడు పార్లమెంటుకు సమర్పించినసిఫారసులు ఇవి.

ఈ కమిటీ చైర్మన్ శ్రీత్రిలోక్ సింగ్ నేడు నివేదికను రాజ్యసభకు సమర్పించారు.

సంయుక్త సంఘంలో 20 మంది రాజ్యసభ సభ్యులు, 40 మంది లోకసభ సభ్యులు వున్నారు. వీరిలో ఆరోగ్యశాఖ మంత్రి దాక్టరు కరణ్‌సింగ్ కూడా ఉన్నారు.

ఆహార కల్తీ నిరోధానికి తేటాయించిన నిధులు ఏ మాత్రం చాలవని, మొదటి మూడు సంవత్సరాల ఎజెండాలలో అసలు ఆహార కల్తీ నిరోధము గురించిన ప్రస్తావనే లేదని, నాలుగవ ఎజెండాలో ఎక్కువగా కేటాయింపు జరిగినా కల్తీ నిరోధం అన్నది దాదాపు లక్ష్యంగానే మిగిలిపోయిందని కూడా కమిటీ అభిప్రాయపడింది.

"తమిళనాడు శాసనసభ పదవీకాలాన్ని పొడిగించరాదు"

వెల్లూరు, జనవరి 5— తమిళనాడు శాసనసభ ఎదనీ కాలాన్ని ఫిబ్రవరి 28 తర్వాత ఎట్టి పరిస్థితులలోను పొడిగించరాదని తమిళనాడు టాయిలర్స్ ప్రోగ్రెసివ్ పార్టీ తీర్మానించింది. అధికారంలో వున్న డి. ఎమ్. కె ప్రభుత్వం నుంచి వైదొలగాలని, అప్పుడు మాత్రమే ఎన్నికలు వ్యాయిగా జరుగగలవని నిన్న జరిగిన సమావేశంలో తీర్మానించారు.

పార్టీ తీర్మానాన్ని దాని అధ్యక్షుడు శ్రీ జి. మారప్పన్ విడుదలచేస్తూ, రాష్ట్రపతులు ఇంకా రాష్ట్రపతులుచేస్తే పక్షాన ఇంకా పేపర్లుచేస్తే శ్రీ ఎమ్. కె. ప్రోత్సహిస్తున్నదని అన్నారు.

పూనేలో పర్కన్ సివంగికి రెండు పిల్లలు

పూనే, జనవరి 5— ఇక్కడి ఒక పర్కన్ కంపెనీలో 16 సంవత్సరాల వయస్సుగల పిశారి అనే సివంగి నేడు రెండు పిల్లలను ప్రసవించింది. ఒక్కొక్క పిల్ల కిలో బరువు వున్నట్టు పర్కన్ మేనేజర్ శ్రీ వసంతానంద్ తెలియజేశారు. అవి ఆరోగ్యంగా వున్నాయని అయన చెప్పారు. పిశారికి నెలరోజులు నెలవు ఇచ్చారు. దానితో పర్కన్‌లో పిల్లలు పెరుగుతుంటాయి.

సివంగికి పాలు ఆహారంగా ఇచ్చేవారు. రేపటినుంచి మామూలుగా రోజూ మాంసం ఆహారంగా ఇస్తారు.

దాని జత సింహం రాజా, పిశారి కూడా పర్కన్ కంపెనీలోనే వున్నాయి.

ఇండియాకు 51 కోట్ల ఆర్థిక సహాయం

ఛస్ ప్రభుత్వం సంసిద్ధత

న్యూఢిల్లీ, జనవరి 5— ఇండియాకు 51 కోట్ల రూపాయల మేరకు ఆర్థిక సహాయం చేయడానికి చెక్ ప్రభుత్వం సంసిద్ధంగా వున్నట్టు పేర్కొన్నారు. ఆర్థిక వృద్ధి, సహకార శాఖ మంత్రి డాక్టర్ జె. పి. ప్రోక్ తెలియజేశారు.

అయిదుగురు సభ్యులతో కూడిన ప్రతినిధివర్గం పాయకుతుగా ఢిల్లీనుంచి ఇక్కడికి రాగానే విలేకరులతో మాట్లాడుతూ, ఈ విధంగా సభ్యత్వాలు ఇవ్వడంవల్ల ఆర్థికాభివృద్ధి జరుగుతుందని ఆశిస్తున్నట్టు ప్రకటించారు.

నెహ్రూ జూలాజికల్ పార్కు సెలవు తేదీ మార్పు

హైదరాబాద్, జనవరి 4— యాత్రికుల సౌకర్యార్థం నెహ్రూ జూలాజికల్ పార్కుకు 12వ తేదీ సోమవారం బదులు 13వ తేదీ మంగళవారం దినంగా ప్రకటించారు.

సభ విజయం

గ్రామాలలో దారిద్ర్య నిర్మూలనకు బహుముఖ వ్యూహం

—సైన్స్ కాంగ్రెసులో శాస్త్రజ్ఞుల సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, జనవరి 5 — గ్రామీణ ప్రాంతాలలో దారిద్ర్యనిర్మూలనకుసమగ్రమైన బహుముఖ వ్యూహాన్ని రూపొందించాలని "దారిద్ర్యం, దాని నిర్మూలనపై" ఇక్కడ జరిగిన గోష్ఠిలో పాల్గొన్న పలువురు ప్రముఖులు సూచించారు.

గ్రామీణ ప్రాంతాలలో పేదల పిల్లలకు విద్య గరపవలసిన అవసరాన్ని కలదని పలువురు సూచించారు.

ఈ గోష్ఠికి అధ్యక్షత వహించిన డాక్టరు స్వామినాథన్ మాట్లాడుతూ దారిద్ర్య నిర్మూలనలో ప్రధానమైన అవరోధం రాజకీయాలని అన్నారు.

తమ సమస్యలపై గ్రామీణ ప్రజలను విద్యావంతులను చేయడంవంటి కర్తవ్యాలై కొనవలసిన అవసరాన్ని కలదని ఆయన అన్నారు.

ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్—డాక్టర్ సర్వేశ్వరరావు గోష్ఠిని ప్రారంభిస్తూ గ్రామీణ జనాలలో పేద తరగతులకు చెందిన ప్రజల రాజకీయ, సాంఘిక సాంస్కృతిక, ఆర్థిక పరిస్థితులకు మానవిక శాస్త్రవేత్తలు గుర్తించాలని సూచించారు.

గ్రామీణ ప్రాంతాలలో సూటికి 50 వంతుల మందికి పైగా దారిద్ర్యాని కంటె ఎక్కువ స్థితిలో వున్నారని, వారి సదవసరాలని గురించి మానవికి శాస్త్రవేత్తలు అంతనా చేయాలని డాక్టరు సర్వేశ్వరరావు సూచించారు.

ప్రొఫెసర్ నిస్సార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల పిల్లలు, పండ్రెండుల పిల్లల కంటె తెలివితక్కువవారు కాదని, వారికి తగు అవకాశమిస్తే తమ ప్రతిభను వ్యక్తం చేయగలరని అన్నారు.

ప్రొఫెసర్ శ్రీ పి. ఆర్. రమేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పేదల నిజమైన అవసరాలను, వారి ఆశలకుమధ్య కారతమ్యాన్ని తగ్గించవలసిన అవశ్యకత కలదని అన్నారు.

డాక్టరు ఎన్.వి. రెడ్డి గ్రామీణ ప్రజల అవసరాలను, కోర్కెలను తీర్చడానికి ఒక కార్యక్రమాన్ని రూపొందించాలని సూచించారు.

చైనాలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి

ప్రధాని గాంధి స్వయంగా పరిశీలించాలని ఆస్ట్రేలియా ప్రొఫెసర్ సూచన

వాలేటు, జనవరి 5— వ్యవసాయం, విద్య, పరిపాలన, పౌష్టికాహార సరఫరాలనుసంబంధించిన కొంత మంది నిపుణులతో కలసి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి చైనా పంపర్శించాలని, అక్కడి పరిస్థితిని స్వయంగా పరిశీలించి, భారతదేశసమస్యలను పరిష్కరించుకొనడానికి వాడు అనువరిస్తున్న పద్ధతులు ఇండియా ఏమేరకు అవలంబించవచ్చునో నిర్ణయించుకొనవచ్చునని భారత సైన్సు కాంగ్రెసులో పాల్గొన్న ఆస్ట్రేలియా ప్రతినిధి ప్రొఫెసర్ థామస్ స్ట్రాడిలన్ సూచించారు.

పెక్కుసార్లు చైనా పంపర్శించిన విక్టోరియా యూనివర్సిటీ ప్రొఫెసర్ స్టాడిలన్ ప్రసంగిస్తూ, పెక్కు వ్యాధులను చైనా అదుపుచేయగలిగిందని, దీనికి ప్రాథమిక ఆరోగ్య విషయంలో శ్రద్ధ ప్రతి ఒక్కరికి తగుపాష్టికాహారమివ్వడం, విద్య అని చెప్పారు.

మహగ్రామీణాభివృద్ధిపై ఆయన ప్రధానంగా ప్రసంగిస్తూ, ప్రపంచంలో చైనా, ఇండియాలు అత్యధిక జనాభాగల దేశాలని, అయితే, ఈ రెండు దేశాలకు ఒక దేశాన్ని గురించి మరొక దేశానికి తగు సమాచారం అందకపోవడం విచారకరమని అన్నారు.

చైనాలో తాము ఏమి తెలుసుకున్నది చెప్పడంకంటే తనను డాక్టరు స్వామినాథన్ కోరారని అందువల్లనే "వ. ప్రభుత్వం, యూనివర్సిటీ అనుమతి లేకుండా నేను కల్పించిన దాన్ని గురించి చెబుతున్నాను" అని స్టాడిలన్ పేర్కొన్నారు.

కడచిన ఏడాది పంతొంబై జరిగిన ఇంటో—ఆస్ట్రేలియా శాస్త్రీయ ఒప్పందంక్రింద ప్రొఫెసర్ స్టాడిలన్‌ను ఈ మహోపదేశం అభ్యర్థించారు.

ఆస్ట్రేలియా అంతర్జాతీయ వ్యవహారాల సంస్థమాజీ అధ్యక్షుడు కూడా అయిన ప్రొఫెసరు స్టాడిలన్ గ్రామీణాభివృద్ధికి పరంపరించి మెక్సికో, ఇరాన్, టాంజానియాల గురించి పెక్కు ఉదాహరణ లిచ్చారు. కాగా, చైనాలో గ్రామీణ అభివృద్ధి గురించి విపులంగా చెప్పారు.

"చైనాలో "బేరిఫూట్ డాక్టర్లు" బేరిఫూట్‌వారు కాదు డాక్టరు కాదు. కాని ప్రాథమిక ఆరోగ్యంలో శిక్షణ పొంది, ఒక టీచరులా పనిచేస్తున్న డాక్టర్లు" అని స్టాడిలన్ పేర్కొన్నారు.

మాచర్ల—నరసరావుపేట రోడ్డుపై లారీ ప్రమాదం: ఇద్దరి మృతి

హైదరాబాద్, జనవరి 5— మాచర్ల—నరసరావుపేట రోడ్డుపై ఒక లారీ లోయలో పడి ప్రక్కనవున్న నీటి మడుగులో పడిన కారణంగా ఇద్దరు ప్రయాణీకులు అక్కడికక్కడే మృతి చెందినట్లు ఇక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి మొన్న సమాచారం అందింది.

ఫోర్డుపై విశ్వాసం సన్నగిల్లుతున్న సూచన

న్యూయార్క్, జనవరి 5— తమను గురించి అమెరికా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, దేశ ఆర్థిక విధానాన్ని ప్రెసిడెంట్ ఫోర్డు మెరుగుపరచగలదన్న విశ్వాసం తమకు లేదని ఎక్కువమంది అమెరికన్ ధనికులు నేషనల్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ దేశవ్యాప్తంగా జరిపిన పోలింగ్‌నుబట్టి తెలుస్తున్నది.

డిసెంబరు 16-11 తేదీలమధ్య జరిపోను ద్వారా 2836 మందితో జరిపిన ఇంటర్వ్యూలలో ఈ వివరాలు వెల్లడైంది.

తమవంటి ప్రజల గురించి ప్రభుత్వం నేడు వాస్తవంగానట్టించుకోవడం లేదని భావిస్తున్నట్లు వారిలో 60శాతం మంది చెప్పారు.

ఆర్థిక విధానాన్ని పోర్డు మెరుగుపరచలేదని భావిస్తున్నట్టు 55 శాతం మంది తెలియజేశారు. 51 శాతం మంది ఆయన విధానాన్ని ఆమోదించారు.

బాల బాలికలకు శాస్త్రీయ దృక్పథం

విద్యా శాఖ మంత్రి ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 5— భారత పూర్వ పరిశోధన శాల ఏర్పాటుచేసిన "తరతరాల జీవన వికాసం". "భారత దర్శనం" ప్రదర్శనలకు విద్యా శాఖ మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు ప్రారంభోత్సవం చేశారు.

ఆ సందర్భంగా మంత్రి ప్రసంగిస్తూ బాలబాలికలకు శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచి, శాస్త్రీయ దృక్పథం పెంపొందించవలసిన అవశ్యకతను వివరించారు.

భారత పూర్వ పరిశోధనశాల ఏర్పడి 125 సంవత్సరాలు పూర్తి అయింది. ఆ సందర్భంగా ఈ ఏడు మాతర కార్యక్రమాలు చేపడుతున్నట్టు ఆ శాల డైరెక్టరు శ్రీ వి. కె. ఎస్. వరదన్ వివరించారు. తమ కార్యకలాపాలు పరిశోధనకు ముఖ్యంగా బాలబాలికలకు తెలియజేయాలనే ఉద్దేశంతోనే ఈ ప్రదర్శన ఏర్పాటు చేసినట్టు ఆయన చెప్పారు.

ఈ సందర్భంగా ఆశాఖ ప్రచురించిన 'సూపెర్నోవా' విద్యాశాఖ మంత్రి శ్రీ ఎమ్.వి. కృష్ణారావుఆవిష్కరించారు.

హైదరాబాద్‌లో ఆశాఖ డిప్యూటి డైరెక్టరు జనరల్ డాక్టరు ఎమ్.వి.ఎస్. మూర్తి స్వాగతం చెప్పారు.

హైదరాబాదు విభాగం పూర్వ పర్యవేక్షకుడు జనరల్ డాక్టరు కె. ఎస్. ప్రసాద్ కృతజ్ఞతలు చెప్పారు.

సూరత్‌లో నాటుసారా కేసులో మృతుల సంఖ్య 37 కు పెరుగుదల

అహమదాబాద్, జనవరి 5— సూరత్‌లోని గుడిసెంపేటలో నాటుసారా తాగి సంభవించిన మరణించినవారి సంఖ్య 37 కు పెరిగిందని అధికార ప్రకటన పేర్కొంటున్నది.

మరి 28 మంది ఆసుపత్రిలో ప్రమాదస్థితిలో వున్నారు. 50వేల మరణించారని అనధికారవర్గాల వారు పేర్కొన్నారు.

బీహార్‌లో నక్సలైట్స్, పోలీసుల మధ్య ఘర్షణలో ఇరువురి మృతి

ఆరా (బీహార్), జనవరి 5— ప్రహ్మపూర్ పోలీసు స్టేషన్ పరిధిలోని లివర్ గ్రామంలో గత బుధవారంనాడు పోలీసులకు, నక్సలైట్లకు మధ్య జరిగిన ఘర్షణలో ఒక నక్సలైటు, బీహార్ మిలిటరీ పోలీసుకు చెందిన ఒక జవాన్ మరణించారు.

అడుగుడు జవాన్‌లకు గాయాలు తగిలి పోలీసు ప్రధాన కార్యాలయానికి మొన్న నట్టు భోజపూర్‌జిల్లా మెజిస్ట్రేట్ తెలియజేశారు.

ఢిల్లీలో వాతావరణ కాలుష్యం

విశాఖపట్నం, జనవరి 5— ఢిల్లీ కాలనీలలో పగటికి పగటి వాతావరణాన్ని నోక్సను కార్బను మొనోక్సైడ్‌తో వాతావరణాన్ని కాలుష్యం చేస్తున్నట్టు డెహ్రాడూన్‌లోని బారత పెట్రోలియం సంస్థ జరిపిన పరీక్షలో వెల్లడైనది.

సైన్సు కాంగ్రెసుకు డాక్టరు బి. పి. పుండీర్ సమర్పించిన పత్రంలో ఢిల్లీలో కార్బను మొనోక్సైడ్‌కు అనుమతించినంతగా పారిశ్రామికంగా పురోగమించిన ఏ దేశంలోను అనుమతించరాదని తెలియజేశారు.

(2 వ పేజి తరువాయి)

శుద్ధిచేసిన విత్తనంతో పెంచిన మొక్కజొన్నలు, వాటినుంచి ఉత్పన్నమైన, కార్బోలిక్ పిండి (బోరు) తోటలు పుష్కిగా, ఎప్పుడూ ఎదిగి ఎక్కువ దిగుబడులు ఇచ్చినట్లు నిర్ధారణ చేయబడింది. పేడిగాలిలో ఎనిమిది గంటలపేపు 540 సెంటిగ్రేడు ఉష్ణోగ్రతలో తెరకు విత్తనాన్ని శుద్ధి చేయాలి. పేడిపిటిలో 500 సెంటిగ్రేడు ఉష్ణోగ్రతలో రెండుగంటలు విత్తనం వుంచితే ఖరీదుకాలదు కొన్ని తెగుళ్ళు 52° సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతలో 20 లేక 30 నిమిషాలుకాలం వుంచితే చాలునని రుజువైనది. ఎర్రకుసుమతెగులు, కొరడా తెగులు, గడ్డికుబ్బు తెగులు పేడిపిటిలో 50° సెంటిగ్రేడు ఉష్ణోగ్రతలో 30 నిమిషాలు విత్తనం శుద్ధిచేస్తే అరికట్టవచ్చునని రుజువైనది.

కావున, పేడిపిటిలో విత్తనాన్ని శుద్ధి చేసి, విత్తనానికి ప్రత్యేకంగా రోటలను పెంచాలి ఇలా శుద్ధిచేసి పెంచిన రోటల నుంచి లభ్యమయ్యే విత్తనాన్ని మరల విత్తనం తోటలు పెంచడానికి వినియోగించి, తమవారి విత్తనంగా వాడాలి. ఈ పద్ధతి క్రమంగా అరికించి, పెనుదెప్పిన తెగుళ్ళనుంచి పైరును కాపాడి ఎక్కువ ఎంటను పొందవచ్చు. పేడిపిటిలో శుద్ధి చేయడానికి ముందు తోటలనుంచి పిలవం చేకరించి శుద్ధిచేయాలి. లేకపోతే తోటల నుంచి చేకరించిన విత్తనం పేడిపిటిలో శుద్ధిచేయడానికి వాడరాదు.

టాంజానియా పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి శ్రీ థాబిట్ కంబో న్యూఢిల్లీలో ప్రధాని ఇందిరా గాంధితో సమావేశం జరిపినప్పటికి దృశ్యం

'ఢిల్లీతో సత్సంబంధాలపట్ల వాషింగ్టన్ ఆసక్తి': మెక్‌గవర్న్ వెల్లడి

ఇస్లామాబాద్, జనవరి 5— ఇండియాతో సత్సంబంధాలుకొనసాగించాలని అమెరికా కోరుకుంటున్నదని సెనెటర్ మెక్‌గవర్న్ ఇక్కడి ప్రకటించారు.

"ఇతర దేశాలతోపాటే ఇండియాతోకూడా సత్సంబంధాలపట్ల మాకు ఆసక్తి వుంది" అని ఆయన వివరించారు.

దేశంలో మూడురోజులపాటుపర్యటనపై మెక్‌గవర్న్ నిన్న ఇక్కడకు వచ్చారు.

ప్రధానమంత్రి భుట్టోతో పాకిస్తాన్‌కు సహాయం, తదితర ఆర్థిక సమస్యలపై ఆయన చర్చలు జరపగలరని రేడియో పాకిస్తాన్ ప్రకటించింది.

దక్షిణాసియాలో పరిస్థితి ఆ ప్రాంతం దేశాలకు బృహత్తరమైన సమస్యలుసవాళ్ళుగా పరిణమించనవని మెక్‌గవర్న్ అన్నారు.

ఈ సమస్యలు నీటికొరత, వాతావరణపరిస్థితులు ఒడుదుడుకుగా వుండడం మున్నగునవనీటిని చక్కదిద్దుకోవడానికి పాకిస్తాన్, ఇండియా, బంగ్లాదేశ్ ప్రభుత్వాలు కృషిచేయవలసి వుంటుందని సెనెటర్ పేర్కొన్నారు.

మెక్‌గవర్న్ విదేశ వ్యవహారాల సెనెట్ కమిటీలో సీనియర్‌వర్గపుప్రాధ్యక్షుడు. దక్షిణాసియాదేశాల వ్యవహారాల పరిశీలనకు ఉపసంఘానికి ఛైర్మన్.

స్కూల్ పిల్లలకు 'బుక్ బ్యాంక్'లు

పశ్చిమ బెంగాలి ప్రభుత్వం నిర్ణయం

కలకత్తా, జనవరి 5 — పాఠశాలల విద్యార్థుల కొరకు 1064 "బుక్ బ్యాంక్"లు ఏర్పాటు చేయాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం సంకల్పించింది.

వీటిలో 500 జూనియర్ హైస్కూల్ విద్యార్థులకు, మిగిలిన 564 హైస్కూల్ విద్యార్థులకు ఏర్పాటౌతాయి.

ఈ బుక్‌బ్యాంకులకు 62 లక్షల రూపాయలని అంచనా.

40 బుక్‌లలో విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరీ తగిన చందాలు సమకూర్చే పథకం 40 సహకార సంస్థలు నెల కొల్పాలని యూత్ సర్వీసెస్ శాఖ నిర్ణయించింది.

ఇటలీకి 52 కోట్ల సరకుల ఎగుమతి

మద్రాసు, జనవరి 5— 1974-75లో 32 కోట్ల విలువగల వివిధ సరకులను ఇండియా ఇటలీకి ఎగుమతి చేసిందని డిపిలోని ఇటలీ రాయబారి డాక్టరు కాలెండా మొన్న వెల్లడించారు.

ఇదేకాలంలో ఇటలీనుంచి 78 కోట్ల విలువగల సరకులను ఇండియా దిగుమతి చేసుకున్నదని ఆయన అన్నారు

ఇండియానుంచి ప్రధానంగా చేనేత వస్త్రాలు, లోహపనిముట్లు పొగాకు, కాఫీ వంటివి ఇటలీకి ప్రధానంగా ఎగుమతి అయ్యాయని ఆయన అన్నారు.

ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానాల ఆధునికీకరణ

కేంద్ర మంత్రి వివరణ

తిరువనంతపురం జనవరి 5— ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానాలను ఆధునికం చేయడానికి కృషి జరుగుతున్నదని కేంద్ర టూరిజం, పౌర విమానయానశాఖ మంత్రి శ్రీ రాజ్‌బహదూర్ మొన్న ఇక్కడ తెలియజేశారు.

1976 డిసెంబరునాటికి ఢిల్లీ, బొంబాయి, మద్రాసు, కలకత్తా నగరాలమధ్య ఎయిర్‌బస్‌లు నడుస్తాయని ఆయన తెలిపారు. ఆ తర్వాత ఆ సర్వీసులను మరి కొన్ని నగరాలలో కూడా విస్తరిస్తారు.

ఫ్లాట్‌ఫారంకూలి 8 మంది మృతి

ప్రెసిడెంట్ బోర్డు ప్రకటన

వాషింగ్టన్, జనవరి 5— అంగోలాలో పోరాటానికి విదేశీ కిరాయి సైనికులకు అమెరికా శిక్షణ యివ్వడం లేదని ప్రెసిడెంట్ ఫోర్డ్ పోర్డు ప్రకటించారు. అయితే, అలాంటి శిక్షణ యివ్వడానికి ప్రభుత్వం ధనసహాయం చేస్తున్నదన్న దానిని ఆయన ఖండించలేదు.

అంగోలాలో సోవియెట్ యూనియన్ సైనిక సహాయం విముక్తిదళాలు దొక్కవలసిన మార్గాలలో అమెరికా కృషిచేస్తున్నట్టు ఆయన తెలియజేశారు.

"కిరాయి సైనికులకు శిక్షణ ఇవ్వడం లేదు"

ప్రెసిడెంట్ బోర్డు ప్రకటన

వాషింగ్టన్, జనవరి 5— అంగోలాలో పోరాటానికి విదేశీ కిరాయి సైనికులకు అమెరికా శిక్షణ యివ్వడం లేదని ప్రెసిడెంట్ ఫోర్డ్ పోర్డు ప్రకటించారు. అయితే, అలాంటి శిక్షణ యివ్వడానికి ప్రభుత్వం ధనసహాయం చేస్తున్నదన్న దానిని ఆయన ఖండించలేదు.

అంగోలాలో సోవియెట్ యూనియన్ సైనిక సహాయం విముక్తిదళాలు దొక్కవలసిన మార్గాలలో అమెరికా కృషిచేస్తున్నట్టు ఆయన తెలియజేశారు.

దుర్ఘటనకు ముందుగానే గనినుంచి బయటపడిన వ్యక్తి

ధన్బాలా, జనవరి 5 —ధన్బాలా గనిలో చిక్కుకొని పోయినట్లు భావించబడిన వ్యక్తి ఒకన్ను ఇక్కడి కేంద్ర కార్యాలయానికి రావడంతో నిశ్చింతి నిస్కయి వచ్చినట్లైనది.

గనిలో చిక్కుకొని పోయినట్లు భావించబడిన 372 మంది పేర్లలిస్టులో అతని పేరుకూడా వుంది.

ఆ ఉద్యోగిపేరు జగదీశ్ సింగ్, మాంఛీర్ జిల్లాకు చెందిన వ్యక్తి.

గనిలో గని ఇతకొలపి పనిచేసేటప్పుడు నింపివోతుందనగా తాను అదృష్టవశాన బయటకు వచ్చినట్లు ఆయన అధికారులకు చెప్పాడు.

అధికారులు విస్మయం చెందినవారై మొదట ఆయన చెప్పిన మాటలను నిశ్చయించలేదు. అయితే ఆతను టోపీ, తన బ్యాడ్జీ నంబరు చూపించడంతో 372 మంది పేరుగల లిస్టు నుంచి ఆతని పేరు కొట్టివేశారు

అయితే, భగవాన్ సింగ్ మృగుడు బందువులు గనిలో చిక్కుకొని పోయారు.

పొయ్యిలో పిల్లలేవని కుటుంబాలు

ధన్‌బాద్, జనవరి 5— దుర్ఘటన జరిగిన డిసెంబరు 27 వ తేదీనుంచి కార్మికులంతా ఇళ్లలోనే. ఎక్కడ గ్రామాలలోను బాలా బందువులు ఇప్పటి వరకు ఇళ్ళలో పొయ్యికి నిప్పు అంటించలేదు. అన్నోదకాలు లేవు ఇరుగు పొరుగువారు ఇప్పటికీ సిస్సు. తినుబండారాలతో కాలం గడుపుతున్నారు.

ఈ దయనీయమైన పరిస్థితి చూచి, పలాయి కార్యక్రమాలలో సమగ్రమైన సంస్థలు ఆకటుంటాలకు వండిన ఆహారాన్ని ఎంచిపెట్టాలని అధికారులు ఆదేశించారు.

ఇవి ఇలా వుండగా, కార్మికవాడలోను, పరిసరప్రాంతాలలోను ఇంకా విషాద వాతావరణం అలుముకొని వుంది. చిక్కుపడిన కార్మికుల పిల్లి హితి బంధువులకు ఆశలుపోలేదు. వారింకా బతుకుపడతారేమోనని తరచుగా గని దగ్గరకు పోతున్నారు.

సహాయం ఒకవైపు, మోసం మరొక వైపు

ధన్బాలా జనవరి 5— ఆపత్సమయంలో పున్నవారిని మానవులు ఎలా ఆదుకోవాడో ధన్బాలాగని దుర్ఘటన ఒకవైపు చూపిస్తూండగా అటువలి వున్నవారికూడా మోసం చేయడానికి మానవుడు వెనుదీయడనికి మరో వంపుటన చిరూపిస్తున్నది.

అమృతకౌర్ అనేక జీహోర్‌యువతి ఒక శిక్షను వివాహమాడింది. అమె భర్తకూడా గనిలో చిక్కుకున్న దురదృష్టవంతులలో ఒకరు. తనకు రావలసిన ఎక్స్‌గ్రేషియా తీసుకొనడానికి అమె అధికారుల దగ్గరకు మెరుపుతీగల గుర్తింపు కార్డులు లాక్కొన్నారు. అనంతరం అమెకు వివాహమే కాలేదని ఆ దుండగులు అలోపించారు.

అమృతకౌర్ తనకు జరిగిన ఈ అన్యాయాన్ని తన తండ్రికి చెప్పింది. తండ్రికూడా తనదుకు జరిగిన దురదృష్టానికి దిగ్భ్రాంతి చెంది వున్నారు. కవినం అధికారుల దగ్గరకు వెళ్ళి చెప్పుకొనే స్థితిలో కూడా లేదు.

ఒక లేడ్ యువకుడు కిడ్నాపుచేసుకొని అమె పట్టుకున్నట్లుగానే వివాహం చేసుకొన్నాడని, పరిహారం పెట్టకపోతే దానికి హక్కులేదని అధికారులకు విన్నవించాడు.

అధికారులు చెమటెంబనే అమెకు డబ్బు చెల్లించారు.

ప్రమాదాలలో సగానికి పైగా మొపెడ్ పిల్లలోనే

ధన్‌బాద్, జనవరి 5— రోడ్డు గనులలో జరిగే ప్రమాదాలలో దాదాపు 50 శాతానికి పైగా మొపెడ్ పిల్లలోనే జరుగుతూనే వుంటాయని గనుల భద్రతా వ్యవహారాల డైరెక్టరేట్ అధికారి పరిశీలనలో వెల్లడైంది.

"ఈ పిల్లు సాధారణంగా జనరల్ పిల్లు తయారవుతాయి కొనసాగుతుంది. గని ఉన్నతాధికారులు అనుమతి నాధారంగా జనరల్ పిల్లులో జరపడం అన్నవి సంప్రదాయం. అందువల్ల దాన్యతలు విస్మరించడంగాని భద్రత కోసం సరాలలో చర్యలు గైకొనక పోవడంగాని మొపెడ్ పిల్లలో జరిగే అవకాశంవుంది" అని ఆ నివేదిక పేర్కొన్నది.

ధన్బాలా గని దుర్ఘటన కూడా మొదట పిల్లులోనే జరిగింది.

ప్రమాదాలలో సూటికి 51శ పైగా కప్పుకూలిపోవడం లేదా గోడలూడి పోవడంవల్ల జరిగినవే వుంటాయి. ఇందుకు గనుల భద్రతకు పర్యవేక్షణ జరిపే అధికారుల నిర్లక్ష్యం. అవక తవకలు బాధ్యతారాహిత్యమే కారణం.

ప్రమాదాలలో "డైరెక్టంగా" జరిగేవి సూటికి 30 మాత్రమేనని కూడా ఆ నివేదిక వెల్లడించింది.

ప్రమాదాలకు సంబంధించినంత వరకు సూటికి 80 శిక్షు మూడవ గంట, చివరిగంట మధ్యలో అవుగతూ వుంటాయి. ఎందువల్లనంటే బొగ్గును తవ్వడం ఎక్కించి ఇంటికి పోవాలని, షిఫ్టుమారకూడా లెక్కచేయకుండా అధికారులదరూ వ్యవహరిస్తారు.

ధన్బాలా గని ప్రమాదంకూడా షిఫ్టు చివరి దశలోనే జరిగింది

గని ప్రమాదాలకు సంబంధించిన అన్ని అంశాల గురించి ఈ నివేదిక పేర్కొన్నదిగాని నివేదికలోపేర్కొనడం గురించి మాత్రం ప్రాదులేదు

కార్మికుల కొరత

గనిలో చిక్కుపడిన కార్మికులకు బదులుగా పనిచేయడంవలనికి కొరత ఎర్పడింపని కిషోరు పి పి సి. అధ్యక్షుడు శ్రీ నిశాంత్ కేశరి అన్నారు.

గ్రామీణులకు తోడ్పడే పరిశోధన అవశ్యకత

డాక్టరు హరినారాయణ్ ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 5— దేశ జనాభాలో 80 శాతం మంది నివసిస్తున్న గ్రామీణుల ఆర్థిక వ్యవస్థను పెంచగల పరిచే విధంగా శాస్త్రీయ, సాంకేతిక పరిశోధనలు జరపాలని, జాతీయ మౌలిక పరిశోధన సంస్థ డైరెక్టరు డాక్టరు హరినారాయణ్ శాస్త్రజ్ఞులను మెప్పుకోరారు.

జాతీయ మౌలిక శాస్త్రజ్ఞుల సంఘం ఆధ్వర్యాన విజ్ఞాన శాస్త్రాభివృద్ధి—విజ్ఞాన సాంకేతిక రంగాలు అనే అంశంపై "వజ్రోత్సవ సమారకం" స్మారక ఉపన్యాసం ఇస్తూ డాక్టరు హరినారాయణ్ ఈ విజ్ఞప్తి చేశారు.

డాక్టరు హరినారాయణ్ తన ప్రసంగం కొనసాగిస్తూ గడచిన ఎనిమిది సంవత్సరాలలో పనిచేశాలు పాటించిన అభివృద్ధి సోపానాలను ఉపహరించారు.

మన ప్రజాస్వామ్యానికి సమకూర్చవలసిన అవసరాలు, అందుకు మనం తీసుకుంటున్నవర్యలమధ్య పెద్దతారతమ్యం వున్నదని, జనాలో 70 శాతం మందికి అత్యవసరంగా ఆహారం, నీరు, వసతి సౌకర్యాలు కల్పించవలసిన అవసరం ఉండగా కేవలం 5 మందిలో 10 శాతం జనాభా అవసరాల కోసం పరిశోధనలు చేయడం జరుగుతున్నదని ఆయన పేర్కొన్నారు.

దేశంలో శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానాభివృద్ధికి నేషనల్ కమిటీ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారు కేంద్రప్రభుత్వం అధ్యక్షతన ఆయిదవ ప్రణాళిక కాలంలో 1,800 కోట్ల రూపాయలు, దాన్నిప్రణాళికాలంలో 250 కోట్లు, ప్రయివేట్ రంగంలో 800 కోట్లు హెచ్చిస్తున్నారని అంటూ ఈ మొత్తం జాతీయ ఉత్పత్తి ఆదాయంలో గ్రాస్ నేషనల్ ప్రొడక్ట్‌లో 0.9 శాతం వుంటుందని వివరించారు.

పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలు తమ జాతీయ ఆదాయంలో దీని క్రింద కేటాయించే శాతం ఉన్నప్పటికంటే గమనార్హమని ఆయన అన్నారు

లఘుపరిశ్రమలలో తయారయ్యే ఉత్పత్తులకు ప్రోత్సాహం

పరిశ్రమల డైరెక్టరేట్‌లో అమ్మకం విభాగం ఏర్పాటు

హైదరాబాద్, జనవరి 5— పరిశ్రమల శాఖ డైరెక్టరేట్‌లో మార్కెటింగ్ విభాగాన్ని ఇటీవల ఏర్పాటుచేశారు. లఘు పరిశ్రమలలో తయారయ్యే ఉత్పత్తుల అమ్మకం నాణ్యతలను పెంచేందుకుగాను వారికి అధికంగా ఉపయోగపడే ప్రభుత్వ శాఖలు, ఇతర ప్రభుత్వ సంస్థలు ప్రభుత్వ రంగసంస్థలలో మార్కెటింగ్ సలహాదారుల సోర్సు, తదితర వనరులను ఆ ఉత్పత్తులకు పరిచయం చేయడం ఈ విభాగం చేయవలసిన పనులు. ఇతర రాష్ట్రాలలో కూడా పోటీకి ఎక్కువ ఎంత గిరాకీ ఉన్నది కనుపెట్టి, అయా మార్కెటింగ్ ఏజెన్సీలతో ఈ విభాగం సత్సంబంధాలు ఏర్పరచుకుంటుంది.

లఘు పరిశ్రమలలో రాష్ట్రంలో తయారయ్యే వస్తువులకు పి దేశాలలో ఏవి ఎంతగా ఎగుమతిఅయ్యే అవకాశం వున్నది అంధ్రప్రదేశ్ స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ వంటి ప్రత్యేకసంస్థల సహకారంతో ఈ విభాగం కృషి చేయవలసి వుంటుంది.

వర్జీనియా వాగానకు వాడవలసిన క్రిమి సంహారక మందులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 5— ఈ క్రింది క్రిమిసంహారక మందులను వి. ఎస్ వి. పొగాకు మీద చలి తే మందులు అక్కడ మీద నిలవవు. నాణ్యత దెబ్బతింటుంది — దేశం నుంచి పొగాకు ఎగుమతులు తగ్గుతాయి అని ఇవి. ఎండ్రిన్, బి హెచ్. సి. డి. టి, లిండేన్, ఆల్డ్రిన్, డెల్డ్రిన్, ఎథాక్సిఫెనస్, పోలిథాల్ డస్ట్, పాంథాన్‌డస్ట్, ఎకటాక్స్ డస్ట్, క్లోరెడెన్, థార్వోవిన్, హెప్టాక్లోర్, పొగాకు ఆర్థాపేపే టాడార్, పేటిసగ, ప్రతి వంటి పంటలకుకూడా ఈ క్రిమి సంహారక మందులు పనిచేస్తాయి.

వి. ఎస్ వి పొగాకుపై ఈ క్రింది పేర్కొనబడిన క్రిమి సంహారక మందులు మాత్రమే పనిచేస్తాయి :

ఎండోసల్ఫాన్, తియోడాన్ కార్బారిల్ (సెవిన్), లిథోమిథాక్ (ఎకటిన్) డెమెటాన్ (రోగార్), ఫాస్ఫామిడాన్ (డైమెక్రాన్), మెథిల్ డిమెటన్ (మెథిమిటాన్)

వీటినయినా అవసరమైన మోతాదులో మాత్రమే వాడాలని పరిశోధనాశాల విడుదల చేసిన ప్రకటనలో కోరింది.

మిలిటరీ ఇంజనీర్ సర్వీసు

గోల్కొండ / ఉప్పు పరిశ్రమ హైదరాబాద్‌లో ఆర్టిసిషియర్స్ పనికొరకు కంట్రాక్టు కొరకు కొంతమంది ఇచ్చుటకు అర్హులగల కంట్రాక్టర్లు పంపిన దరఖాస్తులు 15-1-76 తేదీ నాటికి గ్యారిసన్ ఇంజనీర్ (ప్రాజెక్టు) గోల్కొండ, హైదరాబాద్-500 008 వారిచే కొరబడి వున్నవి. ఎస్టిమేటు విలువ రు. 2.50 లక్షలు. వివరములకు 7-1-76 ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవచ్చును.

davp-088(1031)/75

చిట్టీ పెండరు నోటీసు నెం. 15/75-76, ది. 11-11-75కు సవరణ ఈ క్రింది విధముగా చేయబడినది.

మద్రాసు-కలకత్తా జాతీయరహదారిపై మైలు 489/4 వద్ద మరల వంతెన కట్టుటకు (విశాఖపట్టణం-తువ్వేశ్వరం రికార్డు కిలోమీటరు నందు) (ఆప్రోచ్‌లతో సహా) కట్టుటకు పెండర్లు 30-12-75బదులుగా ది 30-1-76 3.00 గంటలవరకు తీసుకొనబడును. ఈ పని జాబితాకు పెండర్లు ఆదేరోజున గం॥ 3.30 విలువకు తెరవబడును.

పెండరు దరఖాస్తులు 20-1-76 వరకు తీసుకొనబడును. పెండరు పత్రములు ది. 24-1-76 న ఇవ్వబడును. పెండరు పత్రములు కొడుతూ లోగడ దరఖాస్తు వంపించినవారు మరల దరఖాస్తులు పంపనక్కరలేదు.

తతిమా వివరములలో మార్పులేదు.

టి. కృష్ణమూర్తి
మానేజింగ్ డైరెక్టర్, PWD.
విశాఖపట్టణము.13.

8/Advt/75/3-1-76

ఆమ్ ఆద్మీ చీటీ పొర్టు ఆఫీసరు, మహారాష్ట్ర స్టేట్, యిండియన్ మార్కంటైల్ చాంబరు, 3 వ ఫ్లోర్, కామాని మార్గ్, దల్లా ఫ్రుంటియర్, బొంబాయి-400 038

మహారాష్ట్ర ప్రభుత్వం

డ్రెడ్డు అమ్మకం

డ్రెడ్డు అమ్మకమునకు పెండ్లు ఇచ్చుటకు సరియు తీసుకొనుటకు తేదీలు క్రింద వివరము మార్చబడినవి

పెండరు ఇచ్చుటకు లోగ	పెండరు ఇచ్చుటకు మార్చబడిన తేదీ
ఇవ్వబడిన తేదీ 5.1.76 సోమవారం

నాలుగు వేల హరిజన కుటుంబాలకు ఇళ్లస్థలాలు

—నల్లగొండ జిల్లాలో పంపిణీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హుజూరునగరు, జనవరి 5.- ఇటీవల నల్లగొండజిల్లాలో 3 079 మందిహరిజన కుటుంబాలకు ఇంటిపాటు పంచినట్టు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి వెల్లడించారు.

1971 జనాభాలెక్కల ప్రకారం జిల్లాలో షెడ్యూల్డు తెగల జనాభా అందాజు 2 80247 వుండగా 58 వేలకుటుంబాలలో 7252 కుటుంబాలకు పంచాయతీ రాజ్ రజతోత్సవాలకు ముందే ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చారు

1975–76లో 76.36 ఎకరాలు 20 గ్రామాలలోని 845 హరిజన కుటుంబాలకు. 46 వెనుకబడిన తరగతుల కుటుంబాలకు ఇండ్ల ఎట్టాలను ఇచ్చారు.

ప్రస్తుతం జిల్లాకు కేటాయించిన ఏడు లక్షల విదులకు రు. 1 42337 లను ఇప్పటి వరకు అర్హులకు పెట్టారు.

దీనికి తోడుగా మూడు గ్రామాలలో 10 14 ఎకరాల భూమినిసేకరించి డిసోట్ సైట్ గ్రామాలలో 132 కుటుంబాలకు ఎందారు

1 434 ఎకరాలను జిల్లాలోని నాలుగు మండల గ్రామాల నుంచి సేకరించి 40 047 కుటుంబాలకు ఎందవలసినవి అంచనా.

హుజూరునగరు సమితి

నల్లగొండజిల్లా హుజూరునగరు ఎంచాయతీ సమితిలో 490 హరిజన కుటుంబాలకు 12 గ్రామాలలో ఇండ్ల స్థలాలను 29 02 ఎకరాలను ఎంచారని. ఇప్పటికి 1.142 హరిజన కుటుంబాలకు 30 గ్రామాలలో ఇండ్ల స్థలాలను పంచడం జరిగిన దని హుజూరునగరు వి.డి.ఓ. మహ్మద్ అహమ్మద్ తెలిపారు.

వచ్చే మార్చి చివరిలోగా ఇంకా 1.333 హరిజన కుటుంబాలకు ఇండ్ల స్థలాలను దాదాపు 23 గ్రామాలలో ఎంపిలేసిన తలచామని. కార్యక్రమం యుద్ధ ప్రాతిపదికతో ముమ్మరంగా జరుగుతున్న దని ఆయన వివరించారు.

యాదగిరి గుట్టలో బ్యాంకి శాఖ

భువనగిరి, జనవరి 5— గ్రామీణ ఆర్థిక, సామాజికావసరాలను తీర్చే ఏకైక వస్త్ర సహకార సంస్థ అని పేర్కొన్న నల్లగొండజిల్లా యాదగిరిగుట్టలో భువనగిరి కేంద్ర సహకార బ్యాంకి శాఖను ప్రారంభోత్సవంచేస్తూ రాష్ట్రీ సహకార బ్యాంకు ఎర్పన్-ఇన్-చార్జి శ్రీ అక్కిరాజు వాసుదేవరావు అన్నారు.

భువనగిరి కేంద్ర సహకార బ్యాంకి అధ్యక్షులు శ్రీ టి. లక్ష్మారెడ్డి స్వాగతం ఎలుపుతూ ఇప్పటివరకు 15 లక్షల రుణాలను ఎంపిలేచేశామని. 30 లక్షలరుణాలు దాన్యాలు ఎంపిలే చేయనున్నామని తెలిపారు.

ప్రధాన పోషకులు శ్రీమతి రాజ్యం విన్నా వార్షిక నివేదికలో విశేషాలను సహకారులకు అందించారు. మాజీ కార్యదర్శి శ్రీ ఎ. రామచంద్రరావు వార్షిక నివేదిక సమర్పించారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విద్యాలయం ఉద్యోగుల కోర్కెలు

హైదరాబాద్, జనవరి 5— ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న ఉపాధ్యాయేతర సిబ్బంది కోరికలు నెరవేర్చడానికి కావలసిన చిట్టలు వెంటనే సంబంధిత శాఖలకు పంపించడం ఆ ఉద్యోగుల యూనియన్ అధ్యక్షుడు శ్రీ ఎం. రాఘవరావు మిత్రుడు మంత్రి విజ్ఞప్తిచేశారు

1975 జనవరినుంచి, 1976 జనవరి నుంచి కరువుభత్యం ఇప్పించాలని, 1974 అక్టోబరు నుంచి లేదినుంచి కరువు భత్యం కలిపిన వేతనాలు ఇప్పించాలని ఇంకా ఇతర కోరికలను ఆ విజ్ఞప్తిలో ఆయన పేర్కొన్నారు.

విజయనగరంలో రహదారి ఉద్యోగుల సభ

విజయనగరం, జనవరి 5.- మొన్న ఇక్కడ విజయనగరం డివిజనల్ యూనియన్ ఆధ్వర్యాన జరిగిన రహదారుల మూడవ వర్ధంతి, నాల్గవ వర్ధంతి ఉద్యోగులు కలసి యూనియన్ ఎస్టాబ్లిషమెంట్ ఎంప్లాయీస్ యూనియన్ సహకారంతో విజయనగరం మహారాజా ప్రభుత్వ సంస్కృతి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎం శేషగిరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు

బోర్డుల్ మెంబరు లెంబెండు శ్రీ జి కొండలరావు సభకు ప్రారంభోపన్యాసం సభకు శ్రీ కె సూర్యారావు అధ్యక్షత వహించారు

తొలుత శ్రీ కె లక్ష్మీనారాయణ పతి సభకు స్వాగతం చెప్పారు

